# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 5-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:88 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## వెండితెరపై ఇప్పుడు సామాన్యుడే

ఏ కథకైనా స్థానికత అవసరం .. ఇది మన ఊరు కథ .. మనచుట్టూ జరుగుతున్న కథ అనే భావన ఆడియన్స్ కి కలగాలి. అప్పుడే ఆ కథకి వాళ్లు కనెక్ట్ అవుతారు. అలా కాకుండా కథ అనేది ఫారిన్ రోడ్లపై పరిగెత్తుతూ ఉంటే, హీరో అనేవాడు ఆకాశంలో నుంచి ఊడిపడినట్టుగా ప్రవర్తిస్తూ ఉంటే, ఇది మనకి సంబంధించిన కథ కాదు .. తెరపై ఎమోషన్స్ తో మనకి పనిలేదని అనుకుంటాడు.

## హనీమూన్ జంట మిస్సింగ్

"అత్తయ్యా... మేం ఇప్పుడు అడవిలో ట్రెక్కింగ్ చేస్తున్నాం, ఇక్కడో జలపాతం ఉందంట, అది చూడ్డానికి వెళుతున్నాం. మళ్ళీ కాల్ చేస్తాను," ఇవి మేఘాలయలో అదృశ్యమైన సోనమ్ తన అత్తగారితో చివరిసారిగా పలికిన మాటలు. ఏకాదశి కావడంతో ఉపవాసం ఉంటున్న కోడలి యోగక్షేమాలు తెలుసుకుందామని ఫోన్ చేసిన రాజా తల్లికి, ఆ తర్వాత సోనమ్ నుంచి పిలుపు అందలేదు,

## దేశంలో జనాభా లెక్కలకు ముహూర్తం ఫిక్స్

- 2027 మార్చి 1 నుంచి దేశంలో తదుపరి జనాభా గణన
- 70 ఏళ్ల తర్వాత తొలిసారిగా కులాల వారీగా వివరాల సేకరణ
- జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబర్‌లోనే ప్రారంభం
- పారదర్శకత కోసమే కుల గణన అంటున్న కేంద్ర ప్రభుత్వం


2

## త్వరలోనే భారత్ లో స్టార్ లింక్ సేవలు

- దేశంలో ఎలాన్ మస్క్ స్టార్ లింక్‌కు త్వరలో అనుమతులు జారీ అవుతాయన్న కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా
- స్టార్ లింక్ కు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను టెలికమ్యూనికేషన్స్ శాఖ జారీ చేసిందన్న మంత్రి
- సుదూర ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు


2

## తెలంగాణలో జోరుగా ఈవీ వాహనాల కొనుగోళ్లు..


2

- తెలంగాణలో 2 లక్షల మార్కు దాటిన 'ఈవీ'లు
- ఈవీలతో వాటి యజమానులకు, పర్యావరణానికి మేలు
- కాలుష్య నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం
- మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల్లో అత్యధికంగా 80 శాతం బైక్‌లు


2

## కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ

# కక్ష సాధింపే....

### రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు..

- కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం
- ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు
- ఇది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అని విమర్శ
- రైతుల సంక్షేమం కోసమే కాళేశ్వరం కట్టామని వెల్లడి

హైదరాబాద్,జూన్4,(నిజం చెపుతాం)

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐపీ)పై జరుగుతున్న విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యగా మార్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆమె విమర్శించారు. ఈ ప్రాజెక్టులో జరిగినట్లు చెబుతున్న ఆర్థిక అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. కేసీఆర్‌కు ఇటీవల నోటీసులు జారీ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే... మొత్తం తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు.

## బెంగళూరు తొక్కిసలాట ఘటన హృదయవిదారకం

- బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట
- ఘటనలో 11 మంది అభిమానులు మృతి, 30 మందికి పైగా గాయాలు
- చిన్నస్వామి స్టేడియం వెలుపల చోటుచేసుకున్న దుర్ఘటన


2

## అమరావతిలో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం

- మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఉపాధి కల్పన మంత్రుల కమిటీ సమావేశం
- 11 నెలల్లో 9.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్న లోకేశ్
- ఈ ప్రాజెక్టుల ద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం అని వెల్లడి


2

## సైన్యాన్ని కించపరిచే హక్కు లేదు...

- సైన్యంపై గతంలో చేసిన వ్యాఖ్యలపై విచారణ
- "ఆర్మీని కించపరచొద్దు" అంటూ రాహుల్‌కు హైకోర్టు హితవు
- వాక్ స్వాతంత్ర్యానికి హద్దులున్నాయని వ్యాఖ్య


2

## ఇంతమంది వస్తారని ఊహించలేదు

- బెంగళూరులో ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి, పలువురికి గాయాలు
- ఊహించనంత జనం వచ్చారన్న సీఎం సిద్ధరామయ్య


2

## "మహేశ్వరా"అమీన్పూర్ సర్వే నెం1064 లో ప్రభుత్వ భూమికి శఠగోపమేనా.?


అమీన్పూర్ జూన్ 4 (నిజం చెపుతాం)ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను కాపాడాలనే ఉద్దేశంతో తీవ్ర నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల్లో వ్యతిరేకతను సైతం పట్టించుకోకుండా ప్రభుత్వ భూముల పరిరక్షణే మా లక్ష్యం అన్న ఉద్దేశంతో ముందుకు సాగుతుంటే మరోపక్క కొందరు అవినీతి అధికారులు తమ జేబులు నింపుకోవడానికి ప్రభుత్వ భూములకు శఠగోపాలు పెట్టే కొందరు దొంగ రియాల్టర్లకు వంతపడుతూ ఎన్ఓసి పత్రాలు జారీ చేస్తూ అవినీతి సొమ్ముతో జేబులు నింపుకొంటూ పబ్బం గడుపుతున్నారు. అయితే ఆ ఎన్ఓసి పత్రాల ఆధారంగా ప్రభుత్వ భూములను ఆనుకొని వెంచర్లు వేసి కొందరు రియాల్టర్లు ఆ వెంచర్ల కు చుట్టుప్రక్కల ఉన్న ప్రభుత్వ భూములను తమ వెంచర్లో విలీనం చేసి అమాయకులైన వినియోగదారులకు కట్టబెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

- అవినీతి లో రాజ్యమేలుతున్న అమీన్పూర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి.
- ఇక్కడ ప్లాట్లు కొన్న వినియోగదారులకు కుచ్చుటోపి ఖాయం.
- ఇక్కడి ప్లాట్ల కు రిజిస్ట్రేషన్లు జరుగుతాయా.?


2

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం

- తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం
- టీటీడీ ఉన్నతాధికారులు, సరఫరాదారులపై ప్రధానంగా దృష్టి సారించిన సిట్


2

## పాకిస్థాన్ కు ఏడీబీ రూ.6,800 కోట్ల సాయం



అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ గత నెలలో పాకిస్థాన్‌కు భారీ ఆర్థిక ప్యాకేజీని విడుదల చేసిన నేపథ్యంలో, తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) కూడా సుమారు 800 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 6,800 కోట్లు) ఆర్థిక సహాయాన్ని ఆమోదించడంపై భారతదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పొరుగు దేశానికి అందుతున్న ఈ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలకు, సైనిక వ్యయాలకు మళ్లిస్తున్నారని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.గత నెలలోనే ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,500 కోట్లు) ప్యాకేజీని అందుకుంది.

## హైదరాబాద్ బాచుపల్లిలో దారుణం

హైదరాబాద్ నగరంలోని నిజాంపేట పరిధిలోని బాచుపల్లి ప్రాంతంలో బుధవారం తీవ్ర కలకలం రేగింది. ఒక ట్రావెల్ బ్యాగ్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కావడం స్థానికంగా భయాందోళనలకు దారి తీసింది. బాచుపల్లిలోని రెడ్డీస్ ల్యాబ్ ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశంలో అనుమానాస్పదంగా ఒక సూట్‌కేసు పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. దాని నుంచి దుర్వాసన వెలువడుతుండటంతో వారికి అనుమానం వచ్చింది. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు.



# “మహేశ్వరా”అమీన్పూర్ సర్వే నెం1064 లో ప్రభుత్వ భూమికి శఠగోపమేనా.?

మొదటిపేజీ తరువాయి..

అయితే అక్కడ నూతనంగా ఏర్పాటు అవుతున్నా ఆ వెంచర్ యాజమాన్యం 39 గుంటలు ప్రభుత్వ భూమికి శఠగోపం పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ ను, టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించినా వారు తలా, తోక లేని సమాధానాలు చెప్పడం అనుమానాలకు తావిస్తోంది.

**గతంలోనే అక్కడ వెంచర్ వేశారా.??**

కాగా అమీన్పూర్ పరిధిలోని 1064 సర్వే నంబర్ లో గతంలోనే ఒక వ్యక్తి వెంచర్ వేసి అమాయకులకు అంటగట్టి జారుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఇప్పుడు ఇతర వ్యక్తులు అక్కడ మళ్లీ అదే భూముల్లో మళ్లీ వెంచర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ గతంలో ప్లాట్లు కొన్న వారి పరిస్థితి ఏమిటి.? అయితే ప్రస్తుతం వెంచర్ ఏర్పాటు చేస్తున్న ఆ వెంచర్ యాజమాన్యానికి అనుమతులు ఎలా వచ్చాయి.? అనే ప్రశ్నకు సమాధానం లేదు. అంతేకాకుండా ఇక్కడ వెంచర్ నిర్మాణంలో ఎన్నో అక్రమాలు దాగి ఉన్నట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి అయినా ఈ అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అధికారులు కళ్ళు మూసుకుంటున్నారు. రియాల్టర్లు చెరువులను, కుంటలను ధ్వంసం చేస్తూ వెంచర్ల పై వెంచర్లు వేస్తూ అమాయక లబ్ధిదారులకు కుచ్చుటోపి పెడుతుంటే ఇక్కడ ప్రశ్నించే వారే లేరా.? పొట్ట కట్టుకుని, రూపాయి, రూపాయి దాచుకొని ప్లాట్లు కొనాలని ఉత్సాహంలో ఇలాంటి ప్లాట్లుకొన్న అమాయక వినియోగదారులు ఇలాంటి కేటుగాళ్ల ఉచ్చులో పడాల్సిందేనా.? ఇకనైనా ప్రజలు అమీన్పూర్ ప్రాంతంలో ప్లాట్లు కొనాలంటే ఒకటికి పది సార్లు విచారణ జరుపుకుని, ఆ వెంచర్




కి సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా తెలుసుకున్న తర్వాతే ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుక్కోవాలని కొందరు మోసపోయిన అమాయకులు సూచిస్తున్నారు.

## త్వరలోనే భారత్ లో స్టార్ లింక్ సేవలు

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ కమ్యూనికేషన్స్ సంస్థ స్టార్ లింక్‌కు భారత్‌లో కార్యకలాపాల కోసం లైసెన్సు దాదాపుగా వచ్చినట్లేనని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. స్టార్ లింక్‌కు టెలీకమ్యూనికేషన్ శాఖ లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేసిందని ఆయన వెల్లడించారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ తుది అనుమతులు జారీ చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం దేశంలో శాటిలైట్ కనెక్టివిటీ కోసం వన్ వెబ్, రిలయన్స్ సంస్థలకు అనుమతులు ఉన్నాయని, స్టార్ లింక్‌కు అనుమతుల జారీ ప్రక్రియ కూడా దాదాపు పూర్తయిందని మంత్రి తెలిపారు. త్వరలోనే లైసెన్సు జారీ అవుతుందని భావిస్తున్నానని ఆయన అన్నారు.సర్వీస్‌ను పరీక్షించే నిమిత్తం వన్‌వెబ్, రిలయన్స్‌కు మినిమల్ ఎక్స్‌ప్లోరేటరీ బేసిస్ ప్రాతిపదికన స్పెక్ట్రమ్ కేటాయింపు జరిగిందని తెలిపారు. స్టార్ లింక్ సైతం ఇదే విధంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఆ తర్వాత కమర్షియల్ కార్యకలాపాల కోసం స్పెక్ట్రమ్ కేటాయింపులకు సంబంధించి విధి విధానాలను ట్రాయ్ జారీ చేస్తుందని మంత్రి వివరించారు. సుదూర ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు.

## కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపే

ఈ చర్యను నిరసిస్తూ ఈరోజు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో ఆమె నిరసనకు దిగారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... “ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది జవాబుదారీతనం కోసం కాదు. కేవలం రాజకీయంగా పరువు తీయడం కోసం. ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్. కేసీఆర్ ఏం తప్పు చేశారు? ఆయనకు నోటీసులు ఇస్తే, యావత్ తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే” అని ఆమె అన్నారు.కార్యక్రమంగా కాళేశ్వరం ప్రాజెక్టును కవిత పేర్కొన్నారు. 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1500 కిలోమీటర్ల కాలువలతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని ఆమె గుర్తుచేశారు. “కాళేశ్వరాన్ని రైతుల సంక్షేమం, భవిష్యత్ తరాల కోసం నిర్మించారు కానీ, రాజకీయాల కోసం కాదు. ఈరోజు, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ పోరాడి సాధించుకున్న ప్రగతిని నాశనం చేస్తోంది. ఎలాంటి కక్ష సాధింపు చర్యలు తీసుకున్నా, ఏ ప్రభుత్వం కూడా కేసీఆర్ వారసత్వాన్ని తగ్గించలేదు” అని కవిత పేర్కొన్నారు.నిజం కచ్చితంగా బయటకొస్తుందని, తెలంగాణ ప్రజలకు నిజంగా ఎవరు సేవ చేశారో చరిత్ర గుర్తుంచుకుంటుందని ఆమె తెలిపారు. గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడాలని డిమాండ్ చేసిన కవిత, కాంగ్రెస్, బీజేపీలు సాగునీరు, రాష్ట్ర సంక్షేమం విషయంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ చేస్తున్న ఒక ప్రణాళికాబద్ధమైన రాజకీయ కుట్ర అని ఆమె విమర్శించారు. కాగా, కేసీఆర్‌తో పాటు మరో ఇద్దరు మాజీ మంత్రులకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో 2 లక్షల మార్కు దాటిన ‘ఈవీ’లు

పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. ఈవీల వల్ల ఈ సమస్య ఉండదు. దీంతో కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవీ వాహనాల అమ్మకాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో పర్యావరణహిత ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీల) సంఖ్య 2 లక్షల మార్కును అధిగమించింది.కాలుష్య నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఈవీ పాలసీతో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు పెరిగాయి. ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసేవారికి రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈవీ వాహనాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే (మార్చి 31) నాటికి రవాణాశాఖ లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1.96 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఏప్రిల్ నెలాఖరుకు ఆ సంఖ్య 2 లక్షలు దాటినట్లు రవాణాశాఖ వర్గాలు వెల్లడించాయి. మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల్లో అత్యధికంగా (80 శాతం పైగా) బైక్‌లు ఉండగా, ఆ తర్వాత కార్లు ఉన్నాయి.ఈవీ వాహనాలతో యజమానులకు, పర్యావరణానికి మేలు జరుగుతోంది. పెట్రోల్, డీజిల్ ఖర్చుతో పోలిస్తే ఛార్జింగ్ ద్వారా వాహన యజమానులకు ఖర్చు బాగా ఆదా అవుతోంది.

## దేశంలో జనాభా లెక్కలకు ముహూర్తం ఫిక్స్...

భారతదేశంలో తదుపరి దేశవ్యాప్త జనాభా గణన (సెన్సస్) 2027 మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభం కానుందని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈసారి సెన్సస్‌లో ఒక కీలక మార్పు చోటుచేసుకోనుంది. దాదాపు ఏడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా కులాల వారీగా వివరాలను కూడా సేకరించనున్నారు. ఈ మేరకు సెన్సస్ చట్టం, 1948, మరియు సెన్సస్ నియమాలు, 1990 ప్రకారం రెండు దశల్లో ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో ఈ ప్రక్రియ ముందుగానే ప్రారంభం కానుంది. ముఖ్యంగా మంచుతో కప్పబడిన, ఏకకాలంలో గణన సాధ్యం కాని ప్రాంతాలైన లడఖ్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని భాగాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 అక్టోబర్ నుంచే జనాభా గణన మొదలవుతుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబర్ 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించారు. మిగిలిన దేశానికి 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు రిఫరెన్స్ తేదీగా ఉంటుంది. ఈ రిఫరెన్స్ తేదీలను వివరిస్తూ అధికారిక ప్రకటన 2025 జూన్ 16న అధికారిక గెజిట్‌లో ప్రచురితమయ్యే అవకాశం ఉంది.కులాల వివరాలను జనాభా గణనలో చేర్చాలన్న నిర్ణయాన్ని ఏప్రిల్ 30న జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. ఈ చర్య పారదర్శకతను, జాతీయ స్థాయిలో ఏకరూపతను తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. “కొన్ని రాష్ట్రాలు కుల సర్వేలను పారదర్శకంగా నిర్వహించాయి, కానీ మరికొన్ని అలా చేయలేదు. ఈ వ్యత్యాసాలు సందేహాలకు తావిచ్చాయి, సామాజిక సామరస్యానికి భంగం కలిగించే అవకాశం ఉంది” అని వైష్ణవ్ పేర్కొన్నారు. ముహూర్తం ఫిక్స్...

## బెంగళూరు తొక్కిసలాట ఘటన హృదయవిదారకం: ప్రధాని మోదీ

ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత విజేతగా నిలవడంతో నగరంలో ఏర్పాటు చేసిన సంబరాలు తీవ్ర విషాదంగా మారాయి. బుధవారం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో భారీగా అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఈ సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.”బెంగళూరులో జరిగిన దుర్ఘటన అత్యంత హృదయ విదారకమైనది. ఈ విషాద సమయంలో, తమ ఆప్తులను కోల్పోయిన వారందరికీ నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను” అంటూ మోదీ సందేశాన్ని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ ఇండియా) ఎక్స్ లో పోస్ట్ చేసింది. అదుపుతప్పిన అభిమానం... వేడుకల్లో అపశ్రుతిపీఎల్ ట్రోఫీ గెలిచిన ఆర్సీబీ ఆటగాళ్లను చూసేందుకు వేలాది మంది అభిమానులు చిన్నస్వామి స్టేడియం వెలుపల గుమిగూడారు. అంచనాలకు మించి జనం తరలిరావడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఒక్కసారిగా తోపులాట జరిగి, అది తొక్కిసలాటకు దారితీసిందని తెలుస్తోంది. దీంతో పలువురు కిందపడిపోగా, వారిపై నుంచి జనం పరుగులు తీయడంతో ఈ ఘోరం జరిగింది.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించే నెయ్యిలో జంతు కొవ్వులు, చేప నూనె వంటివి కల్తీ అయిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తు ప్రస్తుతం మరింత వేగవంతమైంది. టీటీడీ ఉన్నతాధికారులు, నెయ్యి సరఫరా చేసిన సంస్థలే ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తమ విచారణను ముమ్మరం చేసింది.ఇందులో భాగంగా తాజాగా టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నకు నోటీసులు ఇచ్చింది. రెండు రోజులుగా ఆయన్ను అధికారులు ప్రశ్నిస్తున్నారు. అప్పన్నతో పాటు మరో ఆరుగురు టీటీడీ ఉద్యోగులను సిట్ విచారిస్తోంది. ఇక, తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడిన కేసులో ఇప్పటికే 15 మందిని అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన డెయిరీ యజమానులు, ఉద్యోగులు ఉన్నారు. ఈ కుంభకోణంలో భాగంగా 2025 ఫిబ్రవరిలో నలుగురు వ్యక్తులను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అదుపులోకి తీసుకుంది. తమిళనాడుకు చెందిన ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్, ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీకి చెందిన ఇద్దరు ప్రతినిధులు, శ్రీకాళహస్తికి చెందిన వైష్ణవి డెయిరీకి చెందిన ఒక ఎగ్జిక్యూటివ్ అరెస్టయిన వారిలో ఉన్నారు. వీరు నకిలీ పత్రాలు సృష్టించి, టీటీడీ టెండరింగ్ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు సరఫరా చేసిన నెయ్యిలో మాంసాహార కొవ్వులు ఉన్నాయని తేలడంతో భక్తులు, ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తును సిట్ నిర్వహిస్తోంది. కేవలం అరెస్టయిన నిందితులకే పరిమితం కాకుండా, టీటీడీలోని కొందరు అంతర్గత వ్యక్తుల ప్రమేయంపైనా సిట్ దృష్టి సారించింది.

## సైన్యాన్ని కించపరిచే హక్కు లేదు

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైన్యంపై గతంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మన సైన్యాన్ని కించపరిచేలా మాట్లాడే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేసింది.గతంలో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, “దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా స్వాధీనం చేసుకుంది. కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న వారు దాని గురించి ఒక్క ప్రశ్న కూడా అడగరు. అరుణాచల్‌ప్రదేశ్‌లో 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దీని గురించి దేశ మీడియా ప్రశ్నించడం లేదు. ఇది నిజం కాదా? ఇదంతా యావత్ దేశం గమనిస్తోంది” అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపడంతో పాటు విమర్శలకు దారితీశాయి.రాహుల్ వ్యాఖ్యలు సైన్యాన్ని అవమానించేలా ఉన్నాయంటూ కొందరు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆయనపై అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. “భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(%ఖ%) ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కల్పించింది. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ, వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. దేశ సైనికులను కించపరిచే హక్కు ఎవరికీ లేదు” అని న్యాయస్థానం పేర్కొంటూ రాహుల్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

## ఇంతమంది వస్తారని ఊహించలేదు

బెంగళూరులో బుధవారం ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని తాము ఊహించలేకపోయామని ఆయన విచారం వ్యక్తం చేశారు.విలేకరులతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, “ఈ దుర్ఘటన మా విజయోత్సాహాన్ని నీరుగార్చింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని అన్నారు. మంగళవారం రాత్రి ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ ఆలస్యంగా ముగియడంతో, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఈ విజయోత్సవాలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ భాగస్వామ్యంతో కూడా కొన్ని కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టామని ఆయన వివరించారు.ప్రజల స్పందన మా అంచనాలను మించిపోయింది. విధానసౌధ ముందు లక్షకు పైగా జనం గుమిగూడినా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. కానీ చిన్నస్వామి స్టేడియం వద్ద ఈ విషాదం సంభవించింది. క్రికెట్ అసోసియేషన్ గానీ, ప్రభుత్వం గానీ ఇంతటి పరిణామం ఊహించలేదు. స్టేడియం సామర్థ్యం 35,000 కాగా, రెండు నుంచి మూడు లక్షల మంది ప్రజలు తరలివచ్చారని అంచనా. స్టేడియం సామర్థ్యానికి అనుగుణంగానే ప్రజలు వస్తారని భావించాం” అని సిద్ధరామయ్య తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా వైద్యం అందిస్తామని ఆయన ప్రకటించారు.

## అమరావతిలో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం...

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించలేని భారీ పెట్టుబడులను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కేవలం 11 నెలల స్వల్ప వ్యవధిలోనే రాష్ట్రానికి తీసుకువచ్చిందని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, ఉపాధి కల్పన మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ అన్నారు. ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో, 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంపై ఏర్పాటు చేసిన మంత్రులు, ఉన్నతాధికారుల కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించేందుకు యువతకు పెద్ద ఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకోసం ఒక సమగ్ర స్కిల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని మంత్రి లోకేశ్ అన్నారు. బీసీసీఐ సహకారంతో అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని, దీని ద్వారా కూడా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అనుమతుల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు, వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానం చేయాలని సూచించారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి 9.20 లక్షల కోట్ల రూపాయల విలువైన 78 భారీ పరిశ్రమలు, అలాగే 13,895 కోట్ల రూపాయల విలువైన 1,19,580 చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని మంత్రి లోకేశ్ వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు సుమారు 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు, అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వస్తున్న ఎన్టీపీసీ, బీపీసీఎల్, రిలయన్స్, టాటా పవర్ వంటి పెద్ద సంస్థల కోసం ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ)లో పరిశ్రమల వారీగా ప్రత్యేక ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్లను (పీఎంయూ) ఏర్పాటు చేయాలని సూచించారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితలలో డిండి మోడల్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి 105 ర్యాంకు



**- విద్యార్థి కిరణ్ కుమార్ ను ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మరియు అధ్యాపక బృందం అభినందనలు**

డిండి, జూన్ 04 నిజంచెపుతాం :నల్లగొండ జిల్లా డిండి మండలం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థి వడ్త్యా కిరణ్ కు జాతీయస్థాయిలో నిర్వహించే ఐఐటి ప్రవేశ పరీక్ష జేఈఈ అడ్వాన్స్ లో ఆయన ఎస్టి క్యాటగిరిలో 105 వ ర్యాంక్ సాధించాడు. జనరల్ ర్యాంక్ 14183 కార్పొరేట్ కళాశాల విద్యార్థులకు కూడా హస్యసాధ్యమైన ర్యాంకును ఒక ఆదర్శప్రభుత్వ కళాశాల విద్యార్థి సాధించాడు ఈ సందర్భంగా కిరణ్ కుమార్ ను ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు

# గ్రామాలలోని సమస్యలు తెలుసుకుంటూ మార్నింగ్ వాక్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు

**- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి సొంత ఖర్చులతో పులిపాల్పులకు నిరంధించారు**



మునుగోడు జూన్ 04 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో మార్నింగ్ వాక్ చేసుకుంటూ పారిశుద్ధ పనులను అభివృద్ధి పనులను పరిశీలించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఉదయం 6 గంటలకు మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామం చేరుకుని వీధులన్ని కలియ తిరుగుతూ పారిశుద్ధ పనులను పరిశీలించారు... అనంతరం ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు నుండి పులిపలుపుల చెరువుకు నీరు అందించడానికి తన సొంత ఖర్చులతో కాలువ తవ్వించి నీటిని తరలించిన నేపథ్యంలో పులిపలుపుల పెద్ద చెరువులో ఎంత మేరకు నీరు చేరుకుంది చెరువు కట్ట పటిష్టంగా ఉందా లేదా అనే విషయాలతో పాటు చెరువు అలుగును గ్రామస్థులతో కలిసి పరిశీలన చేశారు.పులిపలుపుల నుండి బీరెల్లిగూడం గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించి,, రోడ్డుకు చుట్టు పక్కల ఉన్న రైతులతో మాట్లాడారు... రోడ్డు ను ప్రమాదకర మూల మలుపులు లేకుండా స్ట్రైట్ గా ఉండేలా చూడాలని రోడ్డు కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు. ఉకోండి గ్రామానికి చేరుకుని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ మురళి, మ్రి మత్స్యగిరి యువకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ లో వివిధ కోర్సులలో సీట్ల భర్తీ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఏ టీ సి కొత్త అడ్వాన్సుడు కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలి**

**- కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ.**



డిండి జూన్ 04 నిజం చెబుతాం:డిండి మండల కేంద్రం నందు గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ యందు సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో కోరారు. ఎలక్ట్రిషన్ ,ఫిట్టర్, స్టేనోగ్రఫీ (ఇంగ్లీష్), వెల్డర్ మరియు కొత్త అడ్వాన్స్ కోర్సులలోమ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ ఇండస్ట్రియల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్, పార్టీషన్ ఆర్టిసన్ పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్ సిఎంసి , మిషనింగ్, టెక్నీషియన్ , మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ మొదటి విడత సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులయినా మరియు 14 సంవత్సరాలు పైబడినవారు అడ్మిషన్ల చేసుకోవాలని అడ్మిషన్ల కొరకు. తేది 02 జూన్ 2025 నుండి 21 జూన్ 2025 లోగా ఆన్లైన్ %ట్రిజూ/.ఊట్.వశ్రీఖఅస్త్రుఖు.ప్రశీజ.ఆఆ% నందు రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకోవాలని డిండి పారిశ్రామిక సంస్థ కళాశాల ప్రిన్సిపాల్ వీరబల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు పదవ తరగతి మెమో నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్నటువంటి బోనఫైడ్, మీసేవ కుల ధ్రువీకరణ పత్రాలు ఇమెయిల్ ఐడి ఫోన్ నెంబర్ మరియు ఫోటోతో ఇంటర్నెట్ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఆన్లైన్ అప్లై చేసే ముందు ఎస్ఎస్సి మెమో, (పేరు మరియు పుట్టిన తేదీ) ప్రకారం ఆధార్ కార్డు ఉండాలి అని మరియు ఆన్లైన్ అప్లికేషన్ చేయడానికి వంద రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లింపు చేయాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 118వ వర్ధంతి

**- భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పెత్తందారీ వ్యవస్థను పెకిలించేందుకు పిడికిలి బిగించిన ధీశాలి**

**- నమ్మిన సిద్ధాంతాన్ని తుదిశ్వాస వరకూ ఆచరించిన మహనీయుడు.**

**- పద్మవిభూషణ్ అవార్డుగ్రహీత రావి నారాయణరెడ్డి. నేడు 118వ వర్ధంతి కార్యక్రమం**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పార్లమెంటు సభ్యుడు



యదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 04(నిజం చెపుతాం)బండెనకబండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో వస్తావు కొడుకో నైజాము సర్కరొడా, అంటూ రైతాంగ కార్యకర్త బండి యాదగిరి రాసిన ఈ పాట దోపిడీ, పోరాటం ఉన్నన్నాళు చిరస్మరణీయమే. అయితే ఈ పాటకు ప్రేరణగా నిలించింది భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, రావినారాయణరెడ్డి అని ఎంత మందికి తెలుసు. యాదగిరి లాంటి చదువురాని కార్యకర్తలకు చదువు పోరాటాన్ని నూరిపోశారు. రావి నారాయణరెడ్డి. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పెత్తందారీ వ్యవస్థను పెకిలించేందుకు పిడికిలి బిగించిన ధీశాలి. నమ్మిన సిద్ధాంతాన్ని తుదిశ్వాస వరకూ ఆచరించిన మహనీయుడు. పద్మవిభూషణ్ అవార్డుగ్రహీత రావి నారాయణరెడ్డి. నేడు 118వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవల్ని స్మరించుకుందాం..!!యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి, బోలగాని సత్యనారాయణ, సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటా నాయకులు రావి నారాయణ రెడ్డి నేడు 118వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవల్ని స్మరించుకుంటూ... ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ విమోచన జరిగి సరిగ్గా 85 ఏళ్ల సందర్భంగా వజ్రోత్సవ వేడుకులు జరుగుతున్న సందర్భం నుంచి రావినారాయణరెడ్డిని స్మరించుకోవడం యాదృచ్ఛికం. నారాయణరెడ్డి 1908, జూన్ 4న ఉమ్మడి నల్లగొండ జిల్లా బొల్లేపల్లిలో జన్మించారు. హైదరాబాద్‌లోని రెడ్డి హాస్టల్ మిడిల్ స్కూల్లో ఫస్ట్‌ఫారం చదువుకున్నారు. అక్కడ నుంచి ఎస్.ఎల్‌సీ వరకు హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ హైస్కూల్లో చదివారు. నిజాం కాలేజీలో ఇంటర్ చదివారు. 1940వ దశకంలో హైదరాబాద్‌లో ప్లేగు, కలరా వంటి వ్యాధులు ప్రబలిన సమయంలో స్వాతంత్ర్య సమరయోధురాలు పద్మజానాయుడు నాయకత్వంలోని ప్లేగు నివారణ కమిటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. భారత జాతీయోద్యమ స్ఫూర్తితో బద్దం ఎల్లారెడ్డితో కలిసి 1930లో కాకినాడ వెళ్లి ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొన్నారు. గాంధీజీ పిలుపు మేరకు సొంతూరి (బొల్లేపల్లి)లో ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రాష్ట్రంలో ఖద్దరు ధరించిన తొలి యువకుడు రావినారాయణరెడ్డి. 1967లో తన 60వ ఏట స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి ఆయన వైదొలిగారు. "తొలి తెలుగు సత్యాగ్రాహిగా" భాగ్యనగర వేదికగా 1933లో ఏర్పడిన హరిజనసేవా సంఘానికి కార్యదర్శిగా ఎంపికయ్యారు. అస్పృశ్యత నివారణ కోసం సహపంక్తి భోజనాలు పెట్టారు. బడుగుజీవుల విద్యావికాసం కోసం వంద పాఠశాలలు, రెండు హాస్టళ్లు నెలకొల్పారు. అస్పృశ్యతా నివారణోద్యమ ప్రచారంలో భాగంగా 1934లో గాంధీజీని నగరానికి ఆహ్వానించారు. ఆయన వచ్చిన సందర్భంలో నారాయణరెడ్డి భార్య సీతాదేవి ఒంటిపై నగలన్నీ అమ్మగా వచ్చిన సొమ్ముని "స్వరాజ్య నిధికి" విరాళంగా ఇచ్చారు. మూడుసార్లు 'ఆంధ్ర మహాసభ' అధ్యక్షుడిగా కొలువుదీరారు. 1938లో కాంగ్రెస్‌పై నిజాం ప్రభుత్వం నిషేధం ఎత్తివేయాలని సత్యాగ్రహం చేపట్టిన ఐదుగురు కార్యనిర్వాహక సభ్యుల్లో ఒకే ఒక్క తెలుగు వ్యక్తి నారాయణరెడ్డి. తర్వాత కాలంలో సోషలిస్టు రష్యా ప్రగతికి ముగ్ధుడై, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితుడయ్యాడు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన నల్లగొండ నేత రవి నారాయణ రెడ్డి ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాంను తరిమి నేటికి 75 వసంతాలు గడిచాయి. వేలాది భూములను తమ గుప్పిట్లో పెట్టుకొని నిజాం రాజు, ఆయన అనుచరులు దేశ్‌ముఖ్‌లు,ఖాసీం రిజ్వీ తెలంగాణ ప్రజలను బానిసలుగా మార్చుకున్నారు. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశమంతటా స్వేచ్ఛా గీతాలు ఆలపిస్తున్నా తెలంగాణ మాత్రం నిరంకుశ నిజాం చేతుల్లోనే ఉంది. ఈ పాలనను పారదోలేందుకు పల్లెపల్లెన ప్రజా సంఘాలు నిర్మించి సాయుధపోరాటం చేశాయి. ఈ పోరాటానికి నల్లగొండ జిల్లాకు చెందిన దిగ్గజాలే నాయకత్వం వహించారు. జిల్లాకు చెందిన రావి నారాయణరెడ్డి, భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, ధర్మభిక్షం, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కమలాదేవీ, లక్ష్మారెడ్డి, సుద్దాల హన్మంతు, గుర్రం యాదగిరిరెడ్డి వంటి నేతలు ఉమ్మడి జిల్లాలో నలుమూలల నాయకత్వం వహించి సాయుధ శిక్షణ ఇచ్చి పోరాటానికి ఉపిరిలూదారు. నిజాం ప్రభువుకు, తెలంగాణ సాయుధ పోరాట యోధులకు మధ్య జరిగిన యుద్ధంలో 4వేల మంది అమరులు కాగా, అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వారే 600 మంది ఉన్నారు. 6వేల మంది క్షతగాత్రులు కాగా, ఉమ్మడి జిల్లాలో 2వేల మంది గాయపడ్డారు. ఆంధ్రమహాసభ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ సాయుధపోరాటంలో 3 వేల గ్రామాలను విముక్తి చేశారు. లక్షలాది ఎకరాలను భూమలను భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకుని భూమిలేని నిరుపేదలకు పంచారు. "ఆనాడు నిరుపేద కుటుంబాలకు 500 ఎకరాలు పంపిణీ చేసిన రవి నారాయణ రెడ్డి" తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగంగా తనకున్న 700ఎకరాల్లో 500ఎకరాలను పేదలకు పంచారు. 1952 ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ స్థానానికి పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీచేసి దేశంలోనే అత్యధిక మెజారిటీ పొందిన నేతగా చరిత్రలో నిలిచారు. తొలి పార్లమెంట్‌లో ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా సత్కారం పొందారు. నల్లగొండకు 'నందికొండ ప్రాజెక్టు,నడికుడి రైల్వే జంక్షన్ తీసుకురావడంలో ప్రత్యేక పాత్ర పోషించారు. 1957 ఎన్నికల్లో భువనగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. అప్పుడే ప్రతిపక్ష నాయకుడిగానూ వ్యవహరించారు. ఎంపీ, ఎమ్మెల్యేగా ఉన్నా నిరాడంబర జీవితాన్ని గడిపారు. అసెంబ్లీకి రోజూ రిక్షాలో వెళ్లేవారు. ఈయన ఖ్యాతిని గుర్తించిన భారత ప్రభుత్వం 1992లో పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది. అంతకముందు ఏడాదే ఆయన కన్నుమూశారు. నారాయణరెడ్డి పేరుతో జూబ్లీహిల్స్‌లో ఆడిటోరియం నెలకొల్పారు. తెలంగాణలో సాంస్కృతికోద్యమాన్ని రాజకీయోద్యమంగా మలచిన సమరయోధుడు నారాయణరెడ్డి సేవలు ఈ నేలపై అజరామరం. భావితరాలకు ఆదర్శనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం,సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు,మండల కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్,గ్రామ శాఖ సహాయ కార్యదర్శి బొలగాని అశోక్, జలికపల్లి పాండు,రేగు పాండు,వడ్డబోయిన అచ్చయ్య,గట్టికొప్పుల శ్రీధర్,కారు పోతుల సత్యనారాయణ,కొల్లూరు ప్రభాకర్,గిరబోయిన శ్రీశైలం,మ్రి కుక్కల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి మొదలైనా రైతాంగానికి అందని విత్తనాలు..

**- ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి**

ఆలేరు జూన్ 4 (నిజం చెపుతాం)తొలకరి వ్యవసాయం ప్రారంభమై ఇరవై రోజులు గడుస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని,బ్యాంక్ రుణాలను,రైతు భరోసాను ఇవ్వకుండా రైతులను గాలికి వదిలేస్తున్నారని,ఇలాంటి పరిస్థితులలో రైతులు వ్యవసాయాన్ని సాగుచేయడం ఎలా సాధ్యం అని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి ప్రశ్నించారు...?ఏ ఐ కే ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు రైతులకు సకాలంలో విత్తనాలు,ఎరువులు, పురుగు మందులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 3 నుంచి 5 వరకు మండల,జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు,ధర్నాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం నాడు ఆలేరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా బిక్ష పతి మాట్లాడుతూ తొలకరి వ్యవసాయ మాసం ప్రారంభం అయి ఇరవై రోజులు గడుస్తున్నప్పటికీ రైతాంగానికి కావల్సిన విత్తనాలు,ఎరువులు, పురుగు మందులను సరఫరా చేయకపోవడం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థం అవుతుందని అన్నారు.ప్రతి యేటా రైతులకు ప్రైవేట్ కంపెనీల విత్తన వ్యాపారులు కల్తీ విత్తనాలను సరఫరా చేసి లక్షల రూపాయలను సంపాదిస్తూ రైతులను ఆర్థిక దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు.ప్రైవేట్ విత్తన వ్యాపారుల వద్ద కల్తీ విత్తనాలు పుష్కలంగా ఉంటే,ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం,కల్తీ నివారణ చర్యలు తీసుకోకుండా రైతులకు సకాలంలో సక్రమమైన విత్తనాలను అందించక పోవడం వ్యవసాయాన్ని,రైతాంగాన్ని దివాలా తీయించడమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి,జిల్లా కోశాధికారి బర్మ బాబు,పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య,మామిడాల బాల మల్లేష్,కర్రె స్వామి,తమ్మడి అంజయ్య, వంగాల నర్సింహారెడ్డి,గడ్డం మంకయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,యెలగందుల సిద్దులు,ఆర్.ఉదయ్, కల్లెపు చంద్రయ్య,కడకంచి సత్యనారాయణ, సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.




# నకిలీ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తప్పవు

**- విత్తన డీలర్లకు సమావేశం నిర్వహించారు**

**-మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ**

మునుగోడు జూన్ 04 (నిజం న్యూస్): మునుగోడు రైతువేదిక నందు విత్తన డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ మాట్లాడుతూ డీలర్స్ అందరు విత్తనము అమ్మిన రైతులకి రశీదు తప్పకుండా ఇవ్వాలలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని వివరించారు. అధిక ధరలకు విత్తనాలను అమ్మినచో కఠిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలియ చేశారు. అనంతరం మండలంలోని పలివెల మరియు ఊకొండి గ్రామాల్లో ఎరువుల, విత్తనాల దుకాణాలలో తనిఖీలు చేయడం జరిగినది. దుకాణాలలోనివిత్తనాలను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. విత్తనాల కంపెనీలు, వాటి యొక్క రశీదు లను కూడా పరిశీలించారు. మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు, ఎరువులు కొనేముందు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తూ ఎట్టి పరిస్థితుల్లో కూడా రశీదు ఇవ్వని వారి దగ్గర విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయవద్దని, రేటు తక్కువగా ఉందని ఊరిలో కి వచ్చి అమ్మేవారిని నమ్మి మోసపోవద్దు అని చెప్పారు. ఎవరైనా అమ్మినట్టు తెలిస్తే తప్పకుండా వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియ చేశారు. ఏలాంటి వారు చూపిన ప్రలోభాలకు మోసపోవద్దు అని తెలిపారు. సేంద్రియ ఎరువులు అని, బయోస్ అని చెప్పి తక్కువ రేటుకు అమ్ముతారు. కానీ అవి నాణ్యమైనవి కావు.



కావున రైతులు తప్పకుండా ఎరువులు విత్తనాలు పురుగు మందులు కొనుగోలు చేసే ముందు జాగ్రత్త గా ఉండాలని సూచించారు. ఎటువంటి సందేహం ఉన్న వ్యవసాయ అధికారి కి సమాచారం ఇవ్వాలని సూచించారు...

# భూ-భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం....

**- భూమి సమస్యలు ఉన్న రైతుల కు పరిష్కారం చేస్తాముతహసిల్దార్ సైదులు.**

నేరేడుచర్ల,జూన్ 4(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలంలో యాల్లారం గ్రామ రెవిన్యూ పరిధిలో బుధవారం భూ-భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భూమి సమస్యల ఉన్న రైతులు వచ్చి తాహసిల్దారు సైదులు కి 15,మంది భూ సమస్యలు ఉన్న రైతులుదరఖాస్తులు అందించారు తాహసిల్దార్ వాటిని పరీక్షించి వెంటనేరైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ మౌనిక, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసయ్య, మండల భూ-భారతి కంప్యూటర్ ఆపరేటర్ గణేష్,,



రెవెన్యూ సిబ్బంది, రైతులు ఘంటా గోపాల్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డులను సరెండర్ చేయాలి

**- తహసిల్దార్ నాగార్జున రెడ్డి**

హుజూర్ నగర్ జూన్ 4 నిజం చెపుతాం న్యూస్ప్రభుత్వ ఉద్యోగులు తమ రేషన్ కార్డులను సరెండర్ చేయాలని హుజూర్ నగర్ తహసీల్దార్ నాగార్జున రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని అన్నారు.కావున ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు



స్వచ్ఛందంగా తమతమ రేషన్ కార్డులను వదులుకోవాలన్నారు.భార్యాభర్తలలో ఏ ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగస్తులైనా,వారు రేషన్ కార్డును కలిగి ఉండకూడదని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ రేషన్ కార్డును సరెండర్ చేయకుండా,సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి

**- వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ పద్మావతి.**

నేరేడుచర్ల, జూన్ 4 /నిజం చెపుతాం న్యూస్:వరి పంటలో చీడ పీడల ఉధృతిని తగ్గించడం కోసం సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్. సి. హెచ్ పద్మావతి సూచించారు. బుధవార మండలంలోని సోమారం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. వరి పైరులో ఆశించే దోమ, కాండం తొలుచు పురుగు, ఆకు ముడత, ఉల్లికోడు, కంకినల్లి, అగ్గితెగులు, ఎందాకు తెగులు, పొట్టకుళ్లు యాజమాన్య పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.



సమావేశంలో గడ్డిపల్లి కేవికె శాస్త్రవేత్త నరేష్, ఏఓ జావిద్, ఏఈవో నిర్మల, ఇఫ్కో మేనేజర్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# లింగగిరి లో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత దేవాలయం ప్రారంభోత్సవం

హుజూర్ నగర్ జూన్ 4 నిజం చెపుతాం న్యూస్లింగగిరి గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం, దేవాలయ పునర్నిర్మాణమునకు మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సహకారంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 45 లక్షల అంచనా వ్యయంనకు సిజిఎఫ్ నిధులనుండి 36 లక్షలు దేవాలయ నిధులనుండి మ్యాచింగ్ గ్రాంట్ గా 9 లక్షల రూపాయలతో దేవాలయ పునర్ నిర్మాణమునకు ఆగస్టు 21 2022లో అప్పటి శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి తో శంకుస్థాపన చేయిగా ఆలయ నిర్మాణం పూర్తి అయి నేడు సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట తో కన్నుల పండుగగా జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్న హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కాసర్ల నాగేశ్వరరావు కడియాల రమేష్ వీరస్వామి కిరణ్ బారస



నాయకులు సయ్యద్ అబ్బుల్ నబీ మహమ్మద్ మునీర్ మేడి రాము శివ కందుల సైదిరెడ్డి గురువారెడ్డి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి నిధులను కేటాయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అభినందనీయులు

**- సిపిఐ గ్రామ కార్యదర్శి పోకల ఆంజనేయులు**

గరిడేపల్లి జూన్ 4 (నిజం చెపుతాం)గానుగబండ గ్రామంలోని పీర్ల చావిడి ముందుగల స్థలాని కి, మరియు రహదారికి, సిసి రోడ్డు వేసుకోవడానికి 15 లక్షల రూపాయల నిధులను కేటాయించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభినందనీయులని సిపిఐ గ్రామ కార్యదర్శి పోకల ఆంజనేయులు అన్నారు. బుధవారం రోజు మండలంలోని గానుగబండ గ్రామంలో గల పీర్ల సావిడి వద్ద సిసి రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త వెంకటరెడ్డి, ముజావర్ షేక్ మౌలానా, షేక్ బాషా, సైదులు, నందిపాటి కాశయ్య,



కనుకుంట్ల వీరబాబు, చింతల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం





**- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల,జిల్లా కలెక్టర్,దేవస్థాన ఈవో**

యాదగిరిగుట్ట, జూన్4 (నిజంచెపుతాం)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి, మౌలిక వసతులకు సంబంధించి బుధవారం యాదగిరిగుట్ట కొండపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,దేవాదాయశాఖ డైరెక్టర్ ఆలయ ఈఓ వెంకట్రావు,స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి మరియుదేవస్థాన,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సతీష్ మ్యూజిక్ అకాడమీ లోగో ను ఆవిష్కరించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ

గరిడేపల్లి జూన్ 4 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని అప్పన్నపేట గ్రామానికి డప్పు కళాకారుడు %d% జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ మ్యూజిక్ అకాడమీ అనే సంస్థను నూతనంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి మ్యూజిక్ అకాడమీ లోగో ను తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ కళాకారుల కళా నిలయం రవీంద్ర భారతి కార్యాలయంలో ఆవిష్కరణ చేసి డప్పు కళాకారుడు సతీష్ మరియు వారి బృందానికి అభినందనలు తెలపడం జరిగింది. డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ



రానున్న రోజుల్లో మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ, ఇంకా ఎన్నో గొప్ప అవార్డులు అందుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమరవరపు సతీష్ తో పాటు వారి బృందం సభ్యులు కల్పన, స్వరూప, సుజాత, నాగమణి, రాణి, అపర్ణ, సలోమి, మరియమ్మ, ధనమ్మ, వీరబాబు, శోభన్, అనురాధ, ఉపేంద్ర, సునీత, శారదా, భువనేశ్వరి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 04(నిజం చెపుతాం) ఈ నెల 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో (శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ ) నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో సిపిఎం శాఖ కార్యదర్శులు,మండల, జిల్లా కమిటి సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల,పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ తగ్గించి బ్యాంకులో డబ్బులు వేస్తామని చెప్పి మెల్లగా మెల్లగా సబ్సిడీని ఎత్తివేసి గ్యాస్ ధర పెంచారని విమర్శించారు. ప్రతి ప్రభుత్వ రంగ సంస్థను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అమ్ముతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో జీవిస్తున్న ఏ వ్యక్తి కూడా సంతోషంగా లేరని భయంతో బతుకుతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని తమకున్న హక్కులు అడిగినా..? ప్రశ్నించిన..? నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దాడులు చేస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి నేటికీ ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని,పోచంపల్లి మండలానికి మొత్తమే రాలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపైన, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపైన క్యాడర్ కు అవగాహన కల్పించి, పోరాటాలు రూపొందించడానికి, సిపిఎం



జాతీయ మహాసభలలో తీసుకున్న రాజకీయ నిర్మాణ కర్తవ్యాలను తెలియజేయడానికి ఈనెల 9,10, 11వ తేదీలలో యాదగిరిగుట్ట పట్టణంలో క్లాసులను నిర్వహిస్తున్నామని ఈ క్లాసుల జయప్రదానికి అందరూ తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు. తరగతులను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు యం.సాయిబాబు,ఎస్.వీరయ్య,సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, యండి జహంగీర్,సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య బోధిస్తారని నర్సింహ తెలియజేశారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,మండల కమిటీ సభ్యులు నెలికంటి జంగయ్య,పట్టణ కమిటీ సభ్యులు కోడే బాల్ నర్సింహ,వడ్డేపల్లి యాదగిరి,బుగ్గ లక్ష్మయ్య,పొన్నమోని కృష్ణవేణి కమలమ్మ, మండల పట్టణ నాయకులు కోట భూపాల్ రెడ్డి,కోట పాండురంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి,వి.రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,జూన్4, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆధ్వర్యంలో దామెర ఫంక్షనాల్లో అందించారు.లబ్ధిదారు ఉప్పల లింగస్వామి,మర్రి దుర్గయ్య,సునీత,సుర్వి సువర్ణ,మోగుదాల అరుణ,సుర్వి పద్మ,సుర్వి వనజ,నప్పిడి అందాలు,దొల నర్మద,కేసాని మంజుల,సూరి భార్గవి,లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,చిమిర్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,సుర్వి ముత్యాలు,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు కుక్కల నరసింహ్మ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,నోముల మాధవరెడ్డి,తదితరులు,పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి

**- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 04(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల పరిధిలోని తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని, ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ...జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని,ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు.ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యేతో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు.30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం183 కోట్లతో, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100కోట్లతో, సిఆర్ఆర్ - ఎం ఆర్ ఆర్, ఆర్ అండ్ బి నిధులు 80 కోట్ల రూపాయలతో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో,వేర్ హౌస్ గోదాముల 20 కోట్లతో, కొలనుపాక,కాల్వపల్లి, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో, అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం




ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు ,ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పిలుపునిచ్చారు.

## ఘనంగా ఇంజ మాధవి మహేష్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**-ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల**

యాదగిరిగుట్ట,జూన్4(నిజంచెపుతాం) ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఇంజ మాధవి మహేష్ మాదిగ 15వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా. బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను యాదగిరిగుట్టలో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాధవి మహేష్ లను శాలువాతో ఘనంగా



సత్కరించి,వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె పెంటయ్య గౌడ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇంజ నరేష్,బూడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**- బీర్ల పౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 04(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత అమ్మవారికి బోనాన్ని సమర్పించి



ఆలయ పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత శాలువాకప్పి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ సిబ్బంది శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపూర్ లో జరిగే బహిరంగ సభలో సి.ఎం నోట ఆలేరును రెవెన్యూ డివిజన్ గా అధికార ప్రకటన చేయించాలని

**- ఆలేరు అఖిల పక్ష కమిటీ డిమాండ్**

ఆలేరు జూన్ 4 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం వద్ద అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుమలాపూర్ బహిరంగ సభలో ఆలేరును రెవిన్యూ డివిజన్ గా అధికార ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఆలేరు పేరుకే అసెంబ్లీ అన్ని రంగాలలో విద్యారంగంలో,వ్యాపారంగంలో,పరిశ్రమల రంగంలో,వైద్యరంగంలో పూర్తిగా వెనుకబడిపోయిందనీ ఆలేరు అభివృద్ధి జరగాలంటే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదనీ,దీనిని దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాల నుండి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలను నిర్వహించడం జరిగినదనీ గుర్తుచేశారు.ఇట్టి విషయం పై స్పందించి గత బిఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరులో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి త్వరలో ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తున్నామని అధికార ప్రకటన చేయడం జరిగినది కానీ ఇది అమలు కాలేదనీ ఆలేరు ప్రజలను మోసం చేయడం జరిగినది,అలాగే గత రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి



మరియు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు త్వరలో ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగినది.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడం జరిగినది.పలుమార్లు ఎమ్మెల్యే ప్రెస్మీట్లో కూడా ప్రకటించడం జరిగినది.ఈ క్రమంలో అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడిన సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి త్వరలో ఆలేరు డివిజన్ గా ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం జరిగింది.కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు కావస్తున్న ఇంతవరకు ఆలేరు రెవిన్యూ డివిజన్ సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోవడం శోచనీయము అని, కావున వెంటనే ఎమ్మెల్యే స్పందించి జూన్ 6వ తేదీన జరిగే వాసాలమర్రి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే ఆలేరు రెవిన్యూ డివిజన్ సంబంధించిన అధికార ప్రకటన చేయించాలని ఈ సందర్భంగా వారిని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునురీ వీరేశం,కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్,చెక్క వెంకటేష్, మోరిగాడి శేఖర్,కేమిడి ఉప్పలయ్య,నంద గంగేష్,బాంబే రవి,సముద్రాల సత్యం,కామిటికారి అశోక్,జూకంటి పౌల్,పంగ రవి,జన్న మల్లేశం,వడ్డెమాన్ నరేందర్,ఎలుగల వెంకటేష్,అంజిబాబు,మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చలో ఎల్వోసీ శంకర టూ శారదా యాత్ర ప్రారంభించిన వై యస్ ఆర్,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో జూన్ 4 (సూర్య దిశ)భారత దేశ ఐక్యత,సంస్కృతిని ప్రపంచానికి తెలియజెప్పే మహోన్నత ఉద్దేశం దేశభక్తి సైనికుల పట్ల గౌరవం చాటుతూ కేరళ రాష్ట్రం నుండి కాశ్మీర్ లోని ఎల్ ఓ సి (లైన్ అఫ్ కంట్రోల్) శారద పీఠం వరకు 100 మంది బైక్ రైడర్లు నిర్వహిస్తున్న యాత్ర ఘట్కేసర్ లోని ఆర్వీకే కు మంగళవారం సాయంత్రం చేరుకొని బుధవారం ఉదయం మరలా ప్రయాణాన్ని కొనసాగించిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి జెండా ఊపి వారితో పాటు మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ నివాసానికి చేరుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ యాత్రను ఉద్దేశించి వైయస్సార్ మాట్లాడుతు, భారత దేశ గౌరవాన్ని చాటుతు ఈ యాత్రను సాగిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారుఆపరేషన్ సిందూర్ పేరుతో తిసుకున్న నిర్ణయాలకు శత్రుదేశాలను సైతం గడ గడ లాడించిన భారత ప్రధాని నరేంద్ర



మోది కి ప్రత్యేక ధన్యవాదాలు వైయస్సార్ఉగ్రవాదులను దాదాపు 100 మందికి పైగా మట్టు పెట్టి, పాకిస్థాన్ ఆర్మిలకు నిద్ర లెకుండా చెసి ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నడిపిస్తున్న మన భారత సైన్య త్రివిధ దళాలకు అభినందనలు తెలియజేసిన వైయస్సార్

## మలబార్ గోల్డ్- డైమండ్స్ ను పునః ప్రారంభించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూమ్ 4 (నిజం చెపుతాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన మల్బార్ గోల్డ్ %డ% డైమండ్స్ షో రూమ్ ప్రారంభోత్సవం నకు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి తో కలసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గరిక సుధాకర్ జన్మదిన వేడుకలు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 4( నిజం చెపుతాం ) ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓబిసి రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్ జన్మదిన వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డీ మన కార్యాలయంలో శాలువాతో సన్మానం చేసి ఆశీర్వదించారు, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డిని కలిసి జన్మదిన సందర్భంగా ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్, శ్రీలత, యాదవ్, సాయి,ఏర్వ అశోక్ బండ వినేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## మున్సిపాలిటీ 100 రోజుల కార్యాచరణ...

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 4 ( నిజం చెపుతాం)100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ,తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం,మరియు తడి చెత్త నుండి ఎరువును తయారు చేయడం. ప్లాస్టిక్ వాడకుండా బట్ట సంచులను వాడకం వంటి అవగాహన కలిపించడం జరిగిందిఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వార్డ్ నెంబర్ 1 మరియు రెండులలో ఫాగింగ్ నిర్వహించడం జరిగింది



## శ్రీ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం



**- ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 4 (నిజం చెపుతాం) ఉప్పల్ స్వరూప్ నగర్ లోని కనిగిరి వెంకటేశ్వర స్వామి దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలుగా బిక్కుమాల రమేష్ గుప్తా, చింతలకుంట శ్రీనివాసరెడ్డి కొన్నాని అంజిరెడ్డి,యాసోజు నరసింహ చారి,పూజారి హనుమంతు షామీర్పేట్ రాకేష్ రెడ్డి,సుడుగు భాస్కర్ రెడ్డి,ఆనంద్ ప్రభు నాగారం గాయత్రి దేవి,గజ్జల వెంకట్ రెడ్డి, వంక పవన్ కుమార్, కందాడి సత్తిరెడ్డికే శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు ,ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ వెంకన్న ,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి , మోదుగు మోహన్ రెడ్డి , చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బిక్కుమల్ల అంజయ్య గుప్తా పూజల ప్రభాకర్,ఈగ అంజయ్య ముదిరాజ్ ,తెలకల మోహన్ రెడ్డి బజారు జగన్నాథ గౌడ్, ఆకిటి ఆగం రెడ్డి,భాస్కర్ రెడ్డి,బాబురావు, భూసం రఘునాథరెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, నాగారం వెంకటేష్, మాశెట్టి రాఘవేంద్ర ,సతి , బజార్ నవీన్ గౌడ్, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇతర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు



# మితిమీరిన వేగం (ఓవర్ స్పీడ్)తో వాహనాలు నడపరాదు: ఏ ఎస్ ఐ ఆంజనేయులు



**- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 4 ( నిజం చెపుతాం)రోడ్డు ప్రమాదల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మరియు మితిమీరిన వేగం (ఓవర్ స్పీడ్)తో వాహనాలు నడపరాదు అని నారాయణపేట ఏ ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు.మంగళ వారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో ఏ ఎస్ ఐఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వారికి జరిమానా విధిస్తూ, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లిఎస్ఐ ఏ ఎస్ ఐఆంజనేయులు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ మితిమీరిన వేగంతో ఓవర్ స్పీడ్ గా వాహనాలు నడపరాదని మరియు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. వాహనదారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏ ఎస్ ఐ తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడపరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. మితిమీరిన వేగంతో వాహనాలను నడప రాదని సూచించారు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఏ ఎస్ ఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యునిగా సంవత్సరం పూర్తి చేసుకున్న ఈటల రాజేందర్





**- సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో అభినందన సభ**

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఈటల రాజేందర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూన్ 4 (నిజం చెపుతాం) కంటోన్మెంట్లో ఉండటం మీ అందరి అదృష్టం. పచ్చటి వాతావరణం లో ఉంటున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న పేదలకు తీసుకెళ్లి ఘట్కేసర్లో డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే వారు ఎలా బ్రతకాలి. ఈ ప్రాంతంలో ఇళ్లల్లో పని చేసుకునే వారికి అక్కడ పని దొరుకుతుందా. అందుకే ఏ ప్రాంతంలో ఉన్న వారికి అక్కడే డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని కోరుతున్నాను. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కూడా లైట్ లేవు, డ్రైనేజ్ లేవు, మంచినీరు లేవు. సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు తుర్కపల్లి పక్కన మురారి పల్లెలో పది వేల మందికి ఇల్లు కట్టించారు. చుక్కనీరు లేవు. బోర్లు పడటం లేదు, పక్కన బావులు లేవు, పైప్లైన్ ఇద్దామంటే ఫారెస్ట్ ల్యాండ్. నాలుగేళ్లయిన అక్కడ ఉండే పరిస్థితి లేదు. పదివేల మందికి నీళ్ల ట్యాంకర్లు ఎలా వస్తాయి ? అలా ఉంది ఈ పాలకుల ఆలోచన. ప్రజల సమస్యలు పరిష్కారం చేయడంలో ముందు ఉంటానని మీ అందరికీ మాట ఇస్తున్నాను. వర్షాకాలం వచ్చింది అయినా డ్రైనేజీలు ఇంకా క్లీన్ చేయలేదు. మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని మరోసారి గట్టిగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను హైడ్రా మీద, మూసి ప్రక్షాళన మీద కొట్లాడింది మనమే. ఎలా కూలుస్తారంటూ గల్లా పట్టి అడిగినం. ఖబర్దార్ అని చెప్పింది మనమే. ఇచ్చిన హామీలు దేవుడెరుగు ఉన్న ఇల్లు కూలగొట్టి.. ఉపాధి పోయేలా చేస్తున్న ఈ ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేద్దాం. పేదలకు కంటికి రెప్పలాగా ఎల్లవేళలా కాపాడుతానని ఆనాడు ఏ మాటయితే ఇచ్చానో.. అలానే ఉన్నాను.. ముందు కూడా ఉంటానని మీ కుటుంబ సభ్యులు లాగా ఉంటానని హామీ ఇస్తున్నానని అన్నారు,

# రాష్ట్ర శాసనసభ అధిపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 4 ( నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కు వికారాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బైరి నవీన్ నేమూరి మహేష్ గౌడ్ డిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికి భూమిపూజ చేసిన ఎంపీడీవో

ఇచ్చోడ జూన్ 04,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని ముక్ర (కే )4 ఇందిరమ్మ ఇండ్లకు,సాత్ నంబర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ ఎంపీడీవో లక్ష్మణ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులకు నిర్మాణ సమయంలో పాటించాల్సిన నిబంధనలు వివరించారు. విడతల వారిగా రూ, 5 లక్షలు మంజూరు అవుతాయని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ లెటర్లను నర్సాపూర్ గ్రామంలో ఎంపీఓ ఆనంద్ గారి చేతుల మీదుగా అందించినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్ నాయక్, ఏ ఈ హర్ష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరకొండ మధుకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు

**- చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**



నేరడిగొండ జూన్ 04(నిజం చెపుతాం న్యూస్) నేరడీగొండ మండల కేంద్రంలోని నూతన ఆలయ బ్రహ్మోత్సవ సందర్భంగా వాడుర్ గ్రామస్తులు వీడీసీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించిన బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ అడే గజేందర్ వడూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయాన్ని గ్రామస్తులు వీడిసి సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆలయం వద్ద షెడ్డు, సిసి ప్లాట్ ఫారం నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్స్ ఇస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవంపై వ్యాసరచన పోటీలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నిజం చెపుతాం):- అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సుభాష్ నగర్ లోని దయానంద యోగా కేంద్రంలో యోగా, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆయూష్ జిల్లా ఇన్చార్జ్ డాగంగాదాస్ మాట్లాడుతూ..పోటీల్లో విజేతలకు ఈ నెల 21న బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి సంగీత, ఫార్మసీస్టులు పురుషోత్తం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మిషన్పై నమ్మకముంది.. కాంగ్రెస్పై విశ్వాసం లేదు: కవిత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నిజం చెపుతాం):- కాళేశ్వరం కమిషన్పై తమకు నమ్మకముందని, కాంగ్రెస్పై విశ్వాసం లేదని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహాధర్నా ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు దాదాపు రూ.80,000 కోట్ల వ్యయంతో కడితే లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. ఎస్సారెస్పీ నిర్మించడానికి కాంగ్రెస్కి దశాబ్దాల కాలం పట్టిందన్నారు.

# ఈవీఎం గోడౌన్ను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నిజం చెపుతాం):- నిజామాబాద్ లోని వినాయక్ నగర్లో ఉన్న ఈవీఎం గోడౌనన్ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ను తెరిచారు. ఈవీఎం, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన గదులను, సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.



# అశోక్ నగర్లో లైబ్రరీని ఏర్పాటు చేయాలి: సిపిఐ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నిజం చెపుతాం):- నిజామాబాద్ 33వ డివిజన్ అశోక్ నగర్లో బుధవారం సీపీఐ మహా సభను నిర్వహించారు. ఈ మహాసభకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, నగర కార్యదర్శి వై.ఓమయ్య హాజరై మాట్లాడారు. అశోక్ నగర్ లో విద్యార్థుల కోసం లైబ్రెరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ పోరాటాలు చేస్తుందన్నారు. మురికివాడపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని కోరారు.



# 8 మందికి జరిమానా.. ఇద్దరికి జైలు శిక్ష

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నిజం చెపుతాం):-డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు నిజామాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపారు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్లో పది మందిపై కేసు నమోదు చేశామన్నారు. బుధవారం ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ కౌన్సిలింగ్ నిర్వహించి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచినట్లు చెప్పారు. మరో 8 మందికి రూ.17,000 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.



# నిజామాబాద్ లో వికసిత్ భారత్-అమృత్ కాలం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో "వికసిత్ భారత్ - అమృతకాలం" కార్యక్రమం కింద బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యి మాట్లాడుతూ, గత 11 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతోంది అన్నారు.

# హెూంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డులు అందజేత ఎస్పీ అఖిల్ మహాజన్



ఇచ్చోడ జూన్ 04(నిజం చెపుతాం న్యూస్) అదిలాబాద్ పోలీస్ వ్యవస్థలో దినసరి వేతనాలతో విధులు నిర్వర్తించే హెూంగార్డులకు చేయుత నందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐఏఎస్ ఆలోచనలతో అదిలాబాద్ జిల్లాలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో సభ్యులైన జిల్లా ప్రైవేట్ వైద్యుల సహకారంతో జిల్లాలో మొట్టమొదటిసారిగా హెూంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డును ప్రారంభించడం జరిగింది. నిన్న అదిలాబాద్ స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ హెూంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డులను అందజేయడం జరిగింది ఈ ఆరోగ్య భద్రత పథకం నందు జిల్లాలోని 240 హెూంగార్డులకు, వారి కుటుంబ సభ్యులకు జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రిలో కార్పొరేట్ వైద్యం వీలైనంతవరకు రాయితీలో లభించిందని తెలిపారు. లబ్ధి పొందిన హెూంగార్డులో 40 మంది మహిళ హెూంగార్డు సిబ్బంది మిగిలినవారు పురుషులు హెూంగార్డు సిబ్బంది ఉన్నారు. ముఖ్యంగా ఓపి సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన జిల్లా ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హెూంగార్డుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి హెూంగార్డులకు ఎంతగానో ప్రయోజనం చేసిన జిల్లా ఎస్పీకి జిల్లా హెూంగార్డులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, సిసి కొండరాజు, హెూంగార్డ్ ఆర్ ఐ ఎన్ చంద్రశేఖర్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాలా వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ కొత్తూరు రమేష్, హెూంగార్డు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనలో కేటీఆర్ తో జాన్సన్ నాయక్





జన్నారం, జూన్ 04, (నిజం చెపుతాం న్యూస్): అమెరికా దేశంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జూన్ 2న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు వైభవంగా ముగిశాయి. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ టెక్సాస్ లో పర్యటించారు. అక్కడ మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజాను సందర్శించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు , ప్రజా ప్రతినిధులు ఉన్నారని జాన్సన్ నాయక్ వివరించారు.

# నూతన ఎస్సైగా భాద్యతలు స్వీకరించిన గొల్లపెల్లి అనూష

జన్నారం, జూన్ 04, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండల నూతన ఎస్సైగా గొల్లపెల్లి అనూష భాద్యతలు స్వీకరించారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఆమె నూతన ఎస్సైగా భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై అనూష మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అందరి సహకారాన్ని తీసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్యలు తెలుపవచ్చని ఆమె సూచించారు. కాగా నూతన ఎస్సై అనూషకు పోలీస్ అధికారులు , సిబ్బంది అభినందనలు తెలిపారు.




# ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం




## - భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

లోకేశ్వరం, జూన్ 04 ( నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోజున లోకేశ్వరం మండలంలోని పొట్టపల్లి (బి) గ్రామం లో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు అందరూ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. పొట్ట పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులను కలసి వారి భూ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల వివరాలు పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయి తెలిపారు. జూన్ 3 నుండి 20వ తేదీ వరకు రెండో విడత భూ భారతి సదస్సులు జరుగనున్నాయని తెలిపారు. గ్రామ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇంతకుముందు కలెక్టర్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తాహసిల్దార్లు సర్వరాజ్,ఆర్డీవో కోమల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, శ్రీకాంత్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

తలమడుగు జూన్ 03 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : భూ సమస్యలు ఉన్న రైతులు ఇతర ప్రజలు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవలనీ తలమడుగు మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్ సూచించారు మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సులను రూయ్యాడి కోసాయి గ్రామాల్లో నిర్వహించారు ఈ సందర్భంగా భూ సమస్యల మీద రైతులు దరఖాస్తులు చేసుకోగ అధికారులు వాటిని స్వీకరించారు ఈ నెల 20 వ తేదీ వరకు పలు గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం భూ సమస్యల మీద సదస్సులు చేపట్టడం జరుగుతుంది అని ఈ విషయాన్నీ రైతులు ప్రజలు గమనించగలరు అని అధికారులు తెలిపారు

# సమస్యల పరిష్కారం కొరకే భూభారతి చట్టం



## - ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, తాసిల్దార్స్ సాంబశివుడు

కల్లూరు, జూన్ 04(నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతుల, భూమి యజమానులసమస్యలను పరిష్కరించేందుకు తీసుకొచ్చారని ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ అన్నారు . భూభారతి చట్టం పై రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం కల్లూరు రైతు వేదికలో తాసిల్దార్ పులి సాంబశివుడు అధ్యక్షతన ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సు లో ఏం సి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో రైతులు వద్ద నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తారని తెలిపారు. నదస్సులు అనంతరం ఆన్ లైన్ లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. 2020 అక్టోబర్ ముందు సాదా బై నామలో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలిస్తున్నట్లు ,ఈ సమస్యలు సాధనకు రెవెన్యూ సదస్సులు అనంతరం పరిష్కార మార్గాలు చూపిస్తామని పేర్కొన్నారు. రైతుల సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వెంటనే నేరుగా రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించవచ్చనిఆమె తెలిపారు. కల్లూరు రెవెన్యూ పరిధి నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని దరఖాస్తులు సమర్పించారు .ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతుల కన్నీటి గోస అధికారులకు పట్టదా...?

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 04 (నిజం చెపుతాం) ఇచ్చేది మీరే కొనేది మీరే రైతులు ఆరుంగాలాలు కష్టపడి పండించిన పంట గత నెల 21 నుండి నెల 31 వరకు దాదాపు పది రోజులు కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దాయినా వరి ధాన్యాలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలాంటి ధాన్యాన్ని నా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన అధికారులు మాత్రం రైతులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు అని రైతులు వరి ధాన్యం సంచులతో నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ సిర్గాపూర్ రోడ్డుపై బైఠాయించి వారి ధాన్యానికి నిప్పు పెట్టి నిరసన చేపట్టారు ఈ రెండు మూడు రోజులలో మరి ధాన్యాలను కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు దాదాపు 20 నిమిషాల వరకు ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో


దిలవర్ పూర్ ఎస్సై రవీందర్ వచ్చి రైతులకు నచ్చజెప్పడంతో రైతులు ధర్నా విరమించారు

# -పాత జ్ఞాపకాలు... తీపి గుర్తులు...

చర్ల జూన్ 4 (నిజం చెపుతాం) పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఒకసారి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు పదవ తరగతి 2004-2005 బ్యాచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు 20 సంవత్సరాలు గడిచిన సందర్భంగా బుధవారం చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన జరిగింది ఈ సమ్మేళనంలో సుదూర ప్రాంతాల నుండి కూడా వివిధ శాఖల్లో పని చేస్తున్న వారంతా ఒక చోటకు చేరుకొని పాత జ్ఞాపకాలను ఒకసారి గుర్తుచేసుకొని వారి తీపి కబుర్లను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. బాల్యమిత్రులు ఎక్కడ ఉన్నా మళ్ళీ వచ్చే ఏడాది ఇదే వేదికపై కలుసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం

పాలేరు, జూన్ 4 ( నిజం చెపుతాం న్యూస్) ది. 04-06-2025నబుధవారం ఇందిరమ్మ ఇళ్లకు కొనాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించుకునే వారికి ముగ్గులు పోయడం శుభ సూచకం అని కొనాయిగూడెం గ్రామ ప్రజలు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రివర్యులకు కృతజ్ఞతలు గ్రామ ప్రజల తరపున తెలియజేస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పాలేరు నియోజకవర్గం కోనయగూడెం గ్రామంలో గృహ నిర్మాణ తెలంగాణ రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఇందిరమ్మ గృహాలకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో మరియు హౌసింగ్ ఏ.ఈ. లింగస్వామి, సెక్రెటరీ బైరం దినేష్ కుమార్, లబ్ధిదారులకు నూతన గృహములకు ముగ్గులు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శాఖమూరి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ తురక పాపయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి,



ఖమ్మం, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, వడ్లమూడి నరసయ్య, లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లబ్దిదారులకు అందజేత



పాలేరు జూన్ 4 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలంప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా, గువ్వలగూడెం గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఇటీవల అందజేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన పట్టాలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ వెన్నపూసల సీతారాములు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న స్వంత ఇంటి కల, ఇందిరమ్మ ప్రభుత్వం ద్వారా నెరవేరింది," అని అన్నారు. అలాగే, ఇప్పటికీ మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, ఎండీఓ ఎర్రయ్య, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సమస్యలు పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు




## - తహశీల్దార్ సునీతా , నాయబ్ తహశీల్దార్ లక్ష్మీ

పాలేరు, జూన్ 4 ( నిజం చెప్పుతాం న్యూస్ )చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ అన్నారు. ముదిగొండ మండల పరిధిలోని గోకినేపల్లి, భాణాపురం గ్రామాలలో రెండవరోజు నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రజలు, రైతులు ఎవరైనా సరే భూములకు సంబంధించిన హక్కుల విషయంలో పడుతున్న బాధరపై ఆధారాలతో కూడిన దరఖాస్తులను సమర్పిస్తే అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూర్తి స్థాయి హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీంద్ర, అబ్బాస్, జాన్ పాషా, రమాదేవి, భూ భారతి ఆపరేటర్ ప్రవీణ్, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం...

కల్లూరు జూన్ 4 (నిజం న్యూస్): మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు కల్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని కప్పలబంధం, పేరువంచ ఫీడర్ లోని ముగ్గు వెంకటాపురం, పేరువంచ, కప్పల బంధం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఆర్.వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

పాలేరు, జూన్ 4 ( నిజం చెబుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంప్ ఆఫీసులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహ స్థలాల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు స్వయంగా పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు , మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, “ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రజల గృహ కల సాకారం అవుతోంది, ప్రతి గృహరహిత కుటుంబానికి సొంత ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది, ప్రజల అభివృద్ధే మా లక్ష్యం,” అని తెలిపారు. లబ్ధిదారుల మొహాల్లో ఆనందం వెల్లివిరిసింది అని ఆయన అన్నారు.





# మొక్కలు నాటండి పచ్చదనాన్ని పెంచండి

**- క్రై సంస్థ పిలుపు**
**- ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటాలి :బీపీ నాయక్**




బోనకల్: జూన్ 4.నిజం చెపుతా%శీ%:పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మనుషులకు ఈ భూమ్మీ మనుగడ అని బీపీ నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రముఖ ఎన్జీవో క్రై (చైల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ సంరక్షణ, పచ్చదనం గురించి ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు, నాయక్ భరోసా వ్యవస్థాపకులు బీపీ నాయక్ పాల్గొన్నారు. అనంతరం పచ్చదనం పెంచడం కొరకు మరింత చొరవ తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ బాలబాలికల చేత మొక్కలు నాటడం కార్యక్రమం, చెట్ల పెంపకం విత్తనాభివృద్ధి వంటి అంశాలను విద్యార్థులకు నేరుగా బోధించడం ద్వారా క్రై సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. మన భూమిని పచ్చగా, స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేద్దాం. చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, శుభ్రమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుదాం. ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత! రేపటి తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన భూమిని అందిద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రై సంస్థ నిర్వాహకులు రాణీ. బాల బాలికలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని అనాధ సౌజన్య పెళ్లికి మంత్రి పొంగులేటి శీనన్న భరోసా

పాలేరు, జూన్ 4 ( నిజం చెపుతాం న్యూస్ ) కూసుమంచి మండలంలోని హీరా మాన్ తండా గ్రామానికి చెందిన అజ్మీర మంగు అజ్మీర బుజ్జి ఇద్దరూ భార్యాభర్తలు గతంలో మరణించడం జరిగింది. వారి కుమార్తె అయిన అజ్మీర సౌజన్య వివాహం సందర్భముగా కూసుమంచి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని పెద్దల సహకారంతో కలిసి విషయం చెప్పగా వెంటనే స్పందించిన మంత్రి సహృదయంతో అజ్మీర సౌజన్య వివాహానికి ఆర్థిక సాయంతో పాటు పెళ్లి వస్త్రాలను సౌజన్యకి బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మూడు నాగేశ్వరరావు, గన్యా నాయక్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# పొంగులేటి అంటే పేదలపాటి పెన్నిధి, అభివృద్ధి ప్రధాత

పాలేరు, జూన్ 4 ( నిజం చెపుతాం న్యూస్ ) మన తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అతి కొద్ది సమయంలోనే ఒకేసారి నేలకొండపల్లి, కూసుమంచి మండలలో 350 మందికి సుమారు 3 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయానిది చెక్కులను మంజూరి చేయించిన తెలంగాణ రెవిన్యూ, గృహనిర్మాణ, మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. పొంగులేటి శ్రీనన్నా నిరంతరం పాలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతూ రైతుల కోసం ప్రభుత్వం రూపొందించిన భూ భారతి ని రాష్ట్రములోనే నేలకొండపల్లి మండలం ను ఎంపిక చేయించి మండలంలో రైతుల సమస్యల పరిస్కారం కోసం కృషి చేసిన మహా నాయకుడు మన పొంగులేటి శ్రీనన్నా, బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిది నుండి సహాయం కోసం కృషి చేస్తు పేద ప్రజలను ఆదుకుంటున్న నాయకడు మన పొంగులేటి శ్రీనన్నా. పాలేరు నియోజకవర్గంలో సీసీ రోడ్లు, బీటి రోడ్లు, అంతర్గత రోడ్లు మంజూరి చేసి నియోజకవర్గంను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న మన పొంగులేటి శ్రీనన్నాకి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, మీవెన్నపూసల సీతారాములుచైర్మన్– నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ.






# ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి...

**- మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ డిమాండ్**

జడ్చర్ల మే 4 (నిజం చెపుతాం)సిద్దిపేట పట్టణ కేంద్రంలో జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ నేతృతంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ పలు డిమాండ్లు పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డి ఏలు వెంటనే విడుదల చేయాలి. జడ్పీఎఫ్ పెండింగ్ మొత్తాలు వెంటనే చెల్లించాలి. మెడికల్ రీంబర్స్‌మెంట్ బిల్లులు ఆమోదించి చెల్లింపులు చేయాలి. కొత్త పి ఆర్ సి తక్షణం ప్రకటించాలి. ఈ సమస్యలు పరిష్కరించకపోతే, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.



# శేరిలింగంపల్లి స్ట్రీట్ లైట్స్ గురించి జిహెచ్ఎంసీ కార్యాలయంలో చర్చ

శేరిలింగంపల్లి, జూన్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న స్ట్రీట్ లైట్స్ మరియు పలు సమస్యలపై మేయర్ ద్వారా అధికారులను ప్రశ్నిస్తూ.. ప్రసంగించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.




# క్రికెట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

మాడ్గుల జూన్ 04(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బుధవారం నగదు బహుమతులు అందజేసినట్లు ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన మొదటి జట్టుకు 10 వేల నగదు బహుమతి కొప్పుల శివకుమార్ గౌడ్, ద్వితీయ బహుమతి 5వేలు కొప్పుల శ్రీరాములు గౌడ్,నగదు తో పాటు షీల్డ్ అందజేసినట్లు వారు చెప్పారు. అదేవిధంగా క్రికెట్ జట్లకు క్రీడా దుస్తులు పందుల మహేష్ గౌడ్,సురేష్ గౌడ్ లు అందజేసినట్లు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కో ప్పుల శివకుమార్ గౌడ్ చెప్పారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, ఏర్పుల రాజకుమార్, పందుల శ్రీకాంత్ గౌడ్, ఎటెల్లి శేఖర్, కొప్పుల భరత్ గౌడ్, కొప్పుల స్వామి గౌడ్, మీది దొడ్డి సైదులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మద్యం మత్తులో కుటుంబాన్ని రోడ్డున పడేసిన యువకులు

జడ్చర్ల మే5, (నిజం చెపుతాం)జడ్చర్ల మండలంలోని నిన్న జరిగిన ఐపీఎల్ క్రికెట్లో రాయల్ చాలెంజ్ టీం గెలిచిన ఆనందంలో మద్యం తాగి ఐదుగురు యువకులు కారును వేగంగా నడిపి స్థానిక రాఘవేంద్ర స్వామి ఆలయం ముందర ఉన్న చెరుకు బండిని ఢీ కొట్టి బోల్తాపడిన సంఘటన నిన్న అర్ధరాత్రి జడ్చర్ల లో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే చర్లపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ కారులో కౌరం పేట చెందిన డ్రైవర్ రవి స్నేహితులతో కలిసి మ్యాచ్ తిలకించి గెలిచిన ఆనందంలో మద్యం తాగి రోడ్డుపై కొచ్చి కారును వేగంగా నడుపుతూ స్థానిక రాఘవేంద్ర స్వామి ఆలయం బయట ఉన్న చెరుకు బండిని ఢీ కొట్టి కారు బోల్తా పడింది కారులో ఉన్న సేఫ్టీ బెలూన్లు ఓపెన్ కావడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకొని గాయాలతో బయటపడ్డారు ఈ ఘటనలో కారు బోల్తా పడి చెరుకు బండి తుక్కుతుక్కు అయ్యింది దీంతో చెరుకు బండి యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఘటన తెలుసుకుని స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని జెసిబి సాయంతో కారును బయటికి తీసి కారు ఓనర్ పై డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు



# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అభిమన్యు రెడ్డి

జడ్చర్ల మే 4, (నిజం చెపుతాం)ఈ రోజు జడ్చర్ల పట్టణంలోని అయోధ్య నగర్ కాలనిలో శ్రీ సింధూర్ వరసిద్ధి వినాయక స్వామి మరియు ధ్వజ స్తంభ, నవగ్రహ విగ్రహ ప్రతిష్టపన మహెూత్సవంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత లిశ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డిపాల్గొని గణనాథుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గణనాథుడి కృపకటాక్షాలతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంనట్లు తెలిపారు.




# కరెంట్ షాక్‌తో బాలుడు మృతి...

జడ్చర్ల మే 4 (నిజం చెపుతాం)జడ్చర్ల మండలంలోని సరస్వతి కాలనీ 3వ వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొక్క రాఘవేందర్ చిన్న కుమారుడు శ్రేయన్స్ సరస్వతి నగర్ కాలనీ పార్క్ దగ్గర ఉన్న ట్రాన్స్ఫర్ కి తగిలి కరెంట్ షాక్ తో చనిపోవడం జరిగింది గతంలో కూడా అక్కడ ట్రాన్స్ఫారానికి తగిలి ఆవు చనిపోవడం జరిగింది ముందు చూపులేని అధికారులు సాటిపిల్లల్ని తమ పిల్లలాగేశ్రద్ధ వహించి ఉంటేఇలాంటి సంఘటనలుజరిగేవి కాదు కదాట్రాన్స్ఫారం చుట్టూ ముల్లకంచ మీద పెట్టి ఉంటేఈరోజు మా బాబు బ్రతికేవాడు ఎన్నిసార్లు ప్రజలు ట్రాన్స్ఫారందగ్గర ములకంచప్రియమణి చెప్పినస్పందించకపోవడం విడ్డూరం కౌన్సిలర్ కానీ కరెంటు వాళ్ళు గాని ఆ ట్రాన్స్ఫారం చుట్టూ ఎలాంటి గోడ నిర్మించుకోవడంతో అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈరోజు ఈ ఘటన జరగడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళారెడ్డి

జడ్చర్ల మే 4 (నిజం చెపుతాం)జడ్చర్ల మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలో ఈ రోజు 4/6/2025 న.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బాలరాజు కు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చిన భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాతృమూర్తి మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపాలిటీ లో పేదలకు గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వలేదని,కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని పేదలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ప్రభుత్వం అని అన్నారు ఇండ్లు లేని పేదలకు అందరికీ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీనాయకులు పెద్ది బాలకృష్ణ,ఆవుల రాఘవేందర్, తూర్పాటి యాదయ్య నాయకులు కాకనూరి మధుసూదన్ రెడ్డి,బాదం సంజీవ్ గుప్త,టౌన్ అధ్యక్షులు మినజ్,జడ్చర్ల మున్సిపాలిటీ కమిషనర్ లక్ష్మా రెడ్డి,హౌసింగ్ ఏఈ ఖాజా మొయినుద్దీన్,వార్డు అధికారులు ఆంజనేయులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# గ్రామాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**- సదస్సులను సందర్శించిన ఆర్డీఓ అనంతరెడ్డి..**





మాడ్గుల జూన్ 04 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అన్నేబోయనపల్లి,కొలుకులపల్లి గ్రామాలలో బుధవారం భూభారతి పై రెవెన్యూ సదస్సు నిర్వహించగా కొల్కులపల్లి లో 6 సుద్ధపల్లిలో ఒక భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్టు తాహాసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. ఈ సదస్సులను ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో )అనంతరెడ్డి కొలుకులపల్లి,సుద్దపల్లి గ్రామాలలో జరుగుతున్న సదస్సులను ఆయన పర్యవేక్షించి మండల స్థాయి అధికారులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. కొలుకులపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీల సంఘం నాయకులు,ఏఎంసి మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి,ఆర్ ఐ శేఖర్,రెవిన్యూ సిబ్బంది రవీందర్ రెడ్డి, యాదయ్య,కంప్యూటర్ ఆపరేటర్లు సందీప్, భార్గవ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మాడ్గుల జూన్ 04 (నిజం చెపుతాం):కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్ల వంశీచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మాడ్గుల మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె)రాములు,నాయకులు మసన విష్ణు ఇంకొంతమంది నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహా, హరిలాల్,పర్వతాలు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లాలునాయక్,రియాజ్,శేఖర్, మహేష్,వెంకటేష్,మధు తదితరులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన నాయకులు





మాడ్గుల జూన్ 04(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ జన్మదిన సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెంటన్న, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు,సుద్ధపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నరసింహ,జిల్లా రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షుడు జింకలపభాస్కర్,మాడ్గుల మండల్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బిక్కయ్య తదితరులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యువకుడు అదృశ్యం కేసు నమోదు

**- సిఐ వేణుగోపాల్ రావు..**



మాడ్గుల జూన్ 04 (నిజం పుతాం):మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన మహమ్మద్ రెహమాన్( 21)సం. అదృశ్యమైన సంఘటన మాడ్గుల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఈ సంఘటనకు సంబంధించి గురువారం సిఐ వేణుగోపాల్ రావు తెలిపిన వివరాల మేరకు రెహమాన్ ఈ నెల నాలుగవ తేదీ ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడని తండ్రి మహమ్మద్ అబ్దుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపు తున్నట్లు తెలిపారు. అదృశ్యమైన వ్యక్తి ఎత్తు ఆరు అడుగులు,గుండ్రటి మొఖం తెలుపు రంగు కలిగి ఉంటాడని ఇంట్లో నుండి వెళ్లిపోయిన సమయంలో బూడిద రంగు షర్టు,నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని సమాచారం తెలిస్తే మాడ్గుల పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

# ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షున్ని సత్కరించిన ఫ్యాక్స్ డైరెక్టర్



తంగళ్లపల్లి జూన్ 4, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవుని నరసయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, ముధిరాజ్ కులస్థులు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం ఐక్యతకు, బలోపేతానికి కృషి చేసి, సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. అనంతరం శాలువాతో సత్కారం చేసిన బండి దేవేందర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దేవుని నరసయ్య, కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు నీరటి బాబు, మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బల్లెపు దేవయ్య, దేవుని రమేష్, బల్లెపు ప్రశాంత్, పొన్నం శంకర్, శ్రీశైలం, శ్రీనివాస్, అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ సంతాప సభలో పాల్గొన్న,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు



రామగుండం ఆర్ సి జూన్ 4,(నిజం చెపుతా%శీ%) ఇందారం వన్ ఎ గనిలో ఎలెక్ట్రికల్ ఫోర్ మెన్ గా పదవి విరమణ పొంది, హైదరాబాద్ లో నివసిస్తున్న సూరంపూడి సూర్యనారాయణ గత నెల 25 వ తేదీన, ఆకస్మాత్తుగా మరణించినారు.ఈ రోజు వారీ స్వగృహము లో జరిగిన సంతాప సభలో..సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ... మృదు స్వభావి, స్నేహశీలుడు సూర్యనారాయణ మరణించడం బాధాకరమని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,వారి కుటుంబానికి ఎల్లా వేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వారిఆత్మకు శాంతి కలగాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు పులి రాజి రెడ్డి,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు టి.ఉమాకర్,సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు,రామ రాజు, నరేందర్ రెడ్డి, రాజనర్సు,సుభాష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు రెండు నిమిషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రకటనలకే పరిమితం దేశవ్యాప్త కులగణన నిర్ణయం ! ఆమోదంకు నోచుకోని బీసీ రిజర్వేషన్ బిల్లులు!!

**- రేపు జరుగనున్న కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జరుగుచున్న జాప్యంపై చర్చించి ఆమోదంకై పలు నిర్ణయాలు గైనాలని విజ్ఞప్తి**

**- పొలాస నరేందర్ అధ్యక్షులు,బీసీ సాధికారిత సంఘం,ఉమ్మడి కరీంనగర్ జిల్లా**



వేములవాడ జూన్ 4 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంతో పాటుగా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో బీసీ చైతన్యం వెల్లివిరుస్తుడడం, దేశమంతా బీసీ వర్గాలు , సామాజికవేత్తలు,ఉద్యమకారులు కులగణన చేయాలని నిప్పుల కుంపట్లయి బగ్గుమంటూ అనేక రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని,బీసీ కులగణన జరిగితే బీసీ జనాభ దామాష ప్రాతిపదికన స్థానిక సంస్థలలో,చట్ట సభల్లో రిజర్వేషన్లు పొంది బీసీలకు సంపూర్ణ న్యాయం జరిగినట్లు అవుతుందని,బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు అవుతుందని,స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ ఫలాలు సిద్దించినట్లు అగునని బీసీ సామాజిక వర్గాల సుదీర్ఘకాలం చేసిన పోరాటాల మేరకు ఎప్రిల్ 30 న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.బ్రిటీష్ వారి పాలనలో మన దేశంలో కులగణన జరిగిందని,మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు బీసీ కులగణన జరుగక పోవడం విచారకరమని,ఒకవేళ మన దేశంలో కులగణన జరిగి ఉంటే,దేశంలో ఏ సామాజిక వర్గం వారు ఎంత మంది ఉన్నారన్న విషయం తెలుస్తుండేదని,వాటికి సంబంధించిన లెక్కలు ఉండేవని వాటి ఆధారంగా బీసీలకు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా, ఉద్యోగ పరంగా ప్రభుత్వాల ద్వార న్యాయం జరిగేదని నరేందర్ అన్నారు.దేశవ్యాప్తంగా జనగణనతో పాటుగా కులగణన చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని సుమారు ఒక మాసం గడుస్తున్నప్పటికి నేటికీ కులగణనకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించక పోవడంతో బీసీ వర్గాలు నిరాశ, నిస్పృహకు గురి అవుచున్నారని,తక్షణమే కులగణన షెడ్యూల్ ప్రకటించాలని,కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించాలని,చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,కేంద్ర మంత్రి వర్గంలో బీసీ సంక్షేమము కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.రేపు సిఎం అధ్యక్షతన జరుగనున్న కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యంపై చర్చించి తగిన నిర్ణయాలు గైకోణాలని రాష్ట్ర ప్రభుత్వంను పొలాస నరేందర్ కోరారు.

# కేంద్ర మంత్రిత్వ శాఖ ఐ అండ్ బి సెక్రటరిని. కలిసిన జిల్లా కలెక్టర్:



ఏటూరునాగారం(ములుగు)జూన్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: బుధవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కు వెచ్చేసిన కేంద్ర మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ కి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో జాయింట్ సెక్రటరీ తో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై.), జల్ జీవన్ మిషన్ (జే.జే.ఎం.) స్కీమ్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జాయింట్ సెక్రటరీ రెండు రోజుల పర్యటన కు వచ్చారని తెలిపారు. జిల్లా లో నీటిపారుదల పాలెం వాగు ప్రాజెక్ట్, ఆర్ డబ్ల్యూ ఎస్ విభాగం జిల్లా ఐ ఈ ఎస్ కన్సల్టెంట్ ఐ హెచ్ హెచ్ ఎల్ లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, విభజన షెడ్లు, స్వచ్ భారత్ పథకం, ఆయిల్ పామ్ మరియు మిరప ప్రాసెసింగ్ యూనిట్లుజిల్లాలో అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కలెక్టర్ జాయింట్ సెక్రటరీకి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఉద్యానవ శాఖ అధికారి సంజీవ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసం జనతా ట్రస్ట్...





**- జనం కోసం జనతా ట్రస్ట్... ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జనత ట్రస్ట్ బృందం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 5(నిజం న్యూస్)ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన కుటుంబానికి అండగా నిలిచి , ఆ ఇంటి పై కప్పుకు సరిపడు రేకులు,పర్దాలు మరియు ఆర్థిక సహాయం అందించిన జనత ట్రస్ట్ బృందం.ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సార సరిత - సాంబయ్యలి గార్ల గుడిసె ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అవ్వడంతో ఆ ఇంటినీ మళ్ళీ నిర్మించుటకు వారి దగ్గర ఆర్థిక స్థోమతలేక దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం ఆ గ్రామ యువకులు లిడాఎం గోగుల రాణాప్రతాప్ రెడ్డి కి తెలియజేయగా వెంటనే స్పందించి వారు మరియు వారి లిజనతా ట్రస్ట్ మిత్ర బృందం తో కలిసి ఆ ఇంటి నిర్మాణానికి సరిపడు రేకులు,పర్దాలు మరియు 5000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అలాగే దాతలు ముందుకు వచ్చి ఆకుటుంబానికి బాసటగా నిలిచారు. దాతల వివరాలు,డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,దొడ్డ రవీందర్,లోకసాని రజనీకాంత్,ఇరుకుల మాధవ్,వజనపల్లి విజయ్ ,కొంకిసా యశ్వంత్,మాలే రాజేష్,కొంకిసా రాజేష్,శ్రీరామ్ కిరణ్,బాదం రంజిత్ ,దేశ గాని సతీష్,నక్కి రెడ్డి మహేందర్ వీరు సహాయం చేసి కుటుంబానికి బాసట గ నిలిచారు.ఈ కార్యక్రమంలో రాధారపు అశోక్ ,గోలి అరవింద్ ,గూడూరు సందీప్ ,ఈసం లక్ష్మీనారాయణ , అచ్చ దయాకర్ ,కొంకిస విఘ్నేష్ ,జూలూరి మనీష్ ,బానోత్ రమేష్ ,సామల ప్రవీణ్ ,అన్వేష్ ,కలీల్ మరియు తదితరులు పాల్గొన్నారు...

# “” స్నేహితుల చేయూత “”



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ జూన్ 4(నిజం న్యూస్)మరణించిన స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన పెంబర్తి వినోద్( అబ్బాస్ వయస్సు 28 సంవత్సరాలు), గత కొద్ది రోజుల క్రితం మే 9వ తేదీన పురుగుల మందు త్రాగి పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మే 14 తేదీన మృతి చెందాడు .విషయం తెలుసుకున్నఅతడి పదవ తరగతి 2012- 13 క్లాస్ మెట్స్ ఆదివారం రోజున వినోద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపుతూ 10 వేల ఆర్థిక సాయం అందించారు .వినోద్ స్నేహితులు, గణేష్, నవీన్, రమేష్ ,రాజేందర్, వంశీధర్ తదితరులు ఉన్నారు.

# మానుకోట మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**-నేటి నుండి పని నిలుపుదల.**
**- కమిషనర్ కు వినతి.**
**- సిఐటియు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు., బి. అజయ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 4,( నిజం చెప్తాం న్యూస్).మహబూబాబాద్ మున్సిపల్ కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ గురువారం నుండి పని నిలుపుదల చేయనున్నట్లుమహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్కు సిఐటియు ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, బి .అజయ్ లు మాట్లాడుతూ, మున్సిపాలిటీలో పనిచేసే దళిత, బడుగు బలహీన వర్గాల కార్మికులకు ఐదు నెలల నుండి వేతనాలు రాకపోతే ఏ విధంగా కుటుంబాలను వెల్లదీస్తారని ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యం వెంటనే వీడి తక్షణం జనవరి నుండి రావలసిన వేతనాలను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఐదు నెలల నుండి వేతనాలు రాకపోతే పనులు ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రతినెలా అయిదో తారీకు లోపు వేతనాలను అందజేయాలని డిమాండ్ చేశారు. మానుకోట మున్సిపల్ కార్మికుల వేతనాలు ఇవ్వనందున గురువారం నుండి పనులు నిలుపుదల చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి అజయ్ పట్టణ కన్వీనర్ కుమ్మరిగుంట్ల నాగన్న, కాంపెల్లి శ్రీనివాస్,, పుచ్చకాయల మధుసూదన్ ,తప్పెట్ల శ్రీకాంత్ , కాగితపు శ్రీనివాస్ విజయ్, పుచ్చకాయల రమణ , వెంగళరావు ప్రియాంక అశోక్ రామస్వామి మురళి,పుష్పరాజ్, చిరంజీవి, ఆవుల వీరన్న, సుజాత, లక్ష్మి, గడ్డం ఎల్లయ్య, వెంకన్న, అమృత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) జూన్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు,కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ కూడా ప్రభుత్వ ఆదేశానుసారము వ్యవసాయ శాఖ సూచనలు మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్ ఇవ్వవలసిందిగా అట్టి బిల్లు మీద లాట్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ రైతు యొక్క పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాపు యజమాని, రైతు సంతకము తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఇట్టి బిల్లును పంట కాలువ అయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638,ఎంటుయు 1224 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని, నూక శాతం ఎక్కువగా వస్తున్న వలన అట్టి రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా చూడవలసిందిగా కోరనైనది. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్కోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని చట్ట ఉల్లంఘున చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఎన్.రవీందర్ డిఎస్పీ,సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరు నాగారం, టాస్కోర్స్ సిఐ రమేష్, సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ సీడ్, పెస్టిసైడ్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# "ఈనెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజవంతం చేయండి"

**- మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్, కృష్ణ తేజ్. తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జ్, ధీరజ్ కుమార్,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, (నిజం చెప్తాం న్యూస్).ఈనెల 14వ తారీఖున దేశవ్యాప్తంగా జరిగే జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ జాతీయలోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు మనోవర్తి కేసులు భార్యాభర్తలకు సంబంధించిన కేసులు అన్ని రకాల సివిల్ కేసులు విద్యుత్ సౌర్యము మొదలైనటువంటి కేసులను రాజీ చేయబడును.కేసులను రాజీపడదలచిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని కోర్టులో గాని సంప్రదించి తమ తమ కేసులను రాజీ చేసుకుని ప్రశాంతమైన జీవనాన్ని గడపాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జ్ ధీరజ్ కుమార్, మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణ తేజ్, మహబూబాబాద్ జిల్లాకోర్టు ముఖ్య కార్యనిర్వహన అధికారి క్రాంతికుమార్, మహబూబాబాద్ అడిషనల్ పోలీస్ సూపరిండెంట్ ఆఫ్ తిరుపతిరావు, సైబర్ డిఎస్పీ శ్రీనివాస్, అన్ని సర్కిల్ల సిఐలు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సయిజ్ అధికారులు మరియు కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బడిబాట 2025-26 ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక తో విజయవంతం చేయాలి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**



ఏటూరునాగారం(ములుగు) జూన్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమం జూన్ 6వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో షెడ్యూల్ను అనుసరించి రోజువారి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో బడిబాట కార్యక్రమం విజయవంతం మరియు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడానికి జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు మండల విద్యాశాఖ అధికారులు మరియు విద్యాశాఖ సిబ్బందికి క్రింది సూచనలు చేయడం జరిగింది. జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో మరియు గ్రామస్థాయిలో అనుబంధ శాఖలలో ఉన్న అధికారులు మరియు సిబ్బందితో ఒక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి పాఠశాలకు సంబంధించిన విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను సంబంధిత శాఖల సహకారంతో అప్డేట్ చేసుకోవాలి.ముఖ్యంగా క్యాచ్ మెంట్ ఏరియా ,తమ హేబిటేషన్లో ఉన్నటువంటి తమ పాఠశాలకు వచ్చే బడిఈడు పిల్లల వివరాలను సేకరించాలి.డ్రాప్ అవుట్స్, ఓ ఎస్ ఈ ఉన్నట్లయితే వారి వివరాలను కూడా సేకరించుకోవాలి.ఉల్లాస్ కార్యక్రమం అమలు మరియు టాస్ లో భాగంగాలి బడిబాట నిర్వహణలో ఇంటింటి సర్వే చేస్తున్నప్పుడు 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యుల వివరాలను కూడా సేకరించాలి. జిల్లా, మండల మరియు గ్రామస్థాయిలలో ఉల్లాస్ కమిటీలు ఏర్పాటు చేయబడినవి. భవిష్యత్తులో నిరక్షరాస్యులుఅయినటువంటి వయోజనులనుఅక్షరాస్యులుగా మార్చటలో ఈ కమిటీలు తమ పాత్ర నిర్వహించడం జరుగుతుంది. బడిబాట నిర్వహించడానికి కావలసిన ఫ్లెక్స్ లు, కరపత్రములు, వాల్ పోస్టర్స్ , పోర్టబుల్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి. అలా ప్రతి పాఠశాల యొక్క టార్గెట్ గ్రూపును ఐడెంటిఫై చేసుకొని, వారి గృహాలను, తల్లిదండ్రులనుసందర్శించడానికి రోజువారి కార్యాచరణను తయారు చేసుకోవాలి.బడిబాటలోఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి.ప్రధానోపాధ్యాయులుతమఉపాధ్యాయులందరితో కోఆర్డినేట్ చేసుకొని ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలి.ముఖ్యంగా పూర్వపు విద్యార్థులు, ఎన్జీవోలు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల యొక్క సహకారం కూడా తీసుకోవాలి.ఆరోజున ఎంతమంది తల్లిదండ్రులను కలవాలో ముందుగా అనుకొని వారి అడ్రస్ లు ఫోన్ నెంబర్లు కూడా తెలుసుకుని వీలైతే ఫోన్ ద్వారా వారికి ముందస్తు సమాచారం అందించి అందరూ కలిసి వెళ్లాలి.ముఖ్యంగా బడిబాట నిర్వహించడానికి కంటే ముందుగానే మన ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని, పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను కరపత్రంలో ప్రింట్ చేయించుకుని వాటిని విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించాలి.

# ఫార్మసీ ఆఫీసర్లు అందరూ మందులను పోర్టల్ లో ఎంట్రీ చేయాలి





**- డాక్టర్ బి రవి రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్.04, (నిజం చెప్తా %శీ% న్యూస్)జిల్లా వైద్య,రోగ్య శాఖ కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్లకు "ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం" పై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, జిల్లాలో ఫార్మసీ ఆఫీసర్లు అందరూ ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించిన, తాత్కాలిక పద్ధతులైన అంతరా ఇంజక్షన్స్, ఓరల్ పిల్స్, ఐ యు సి డి, జిల్లాకు వచ్చిన మందులు, అన్నీ కూడా పోర్టల్ లో, అప్లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో మందులన్నీ మూడు నెలల స్టాక్ ఉంచుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, లో కియా, ఫార్మసీ ఆఫీసర్ రామారావు, డిపిఓ నీలోహన, డిడిఎం సౌమిత్, సూపర్వైజర్ రవి, రాజ్యలక్ష్మి విసిసిఎం, ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జన్మదిన వేడుకలు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 04 (నిజం చెపుతాం) జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు జిల్లా ఉన్నతాధికారులు మరియు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు అభిమానులు హాజరై ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మరికొందరు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించి స్వీట్స్ పంచారు.ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు వారు మాట్లాడుతూ..రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లాకు ఎస్పీగా వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు.అసాంఘిక కార్య కలాపాల నేపథ్యం గల వారిని ,రౌడీ షీటర్లను మత్తు పదార్థాలకు బానిసలైన వారిని పిలిచి వారికి చక్కటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అంతేగాక విద్యార్థులు వివిధ స్వచ్ఛంద సేవా సంఘాలతో మహిళా సంస్థలతో సమావేశాలు నిర్వహించి సంస్కారవంతమైన జీవనాన్ని ఎలా గడపాలో వారికి వివరించారనీ గుర్తు చేసుకున్నారు. అలాగే పండుగలు ఉత్సవాల సందర్భంగా ఆయా మతాలవారిని ఆహ్వానించి శాంతియుత వాతావరణానికి తీసుకున్న జాగ్రత్తలను గూర్చి వివరించారు.చక్కటి వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, స్వర్ణకార, యాదవ సంఘాల వారితోపాటు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పాత అలవాట్లు పక్కకెట్టి పనిచేయండి

**- అందరికీ అండగా ఉంటా -ఆపదలో ఆప్పుడిగా వస్తా**
**-100 రోజుల అవగాహన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 04 (నిజం చెపుతాం)వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.వార్డు అధికారులుగా, మెప్మా ఆర్పీలుగా, జవాన్లుగా, మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలన్నారు.గతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని, విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి, డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు.పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ నగరంలో పారిశు ధ్యం పై ప్రత్యేకత శ్రద్ధ...




**- కాకినాడ నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 4 :- బుధవారం కాకినాడ సిటీ సాంబమూర్తినగర్, రెవెన్యూ కాలనీలో ఉన్న ప్రధాన డ్రైన్ లను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలించారు. డ్రైన్ లలో నీరు పారకుండా అడ్డుగా ఉన్న చెత్తను, శుభ్రం చేసేందుకు వీలుగా లేని ప్రాంతాలను పరిశీలించి వాటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయడం జరుగుతుందని, రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలపై ఎటువంటి ప్రభావం పడకుండా ఉండేందుకు డ్రైన్ లలో పూడిక తీయడం జరుగుతుందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నగరంలో ప్రధాన డ్రైన్ లను నిర్మించడం జరిగిందని, కాని గత ప్రభుత్వంలో వాటి నిర్వాహన చేయకపోవడం వలన ఎక్కడి అక్కడే ఉండిపోయి డ్రైన్ లలో నీరు పారకపోవడం నగరంలోని పలు వార్డులు నీటమునగడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం రానున్న నేపధ్యంలో వర్షాలు పడేలోపు డ్రైన్ లలో పూడికతీతలు పూర్తయ్యేవిధంగా ఆదేశాలు జారీచేయడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు చేస్తున్న కృషి కి ప్రజలు కూడా తొడ్పాటు అందించి బాధ్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ, తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, గాది శివరామకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృధ్వీచరణ్, ఈ.ఈ. మచ్చారావు, డి.ఈ లక్ష్మీనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, కూటమి పార్టీల నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బందరు బీచ్ ఫెస్టివల్‌కు చురుకుగా ఏర్పాట్లు







**- తరలి రానున్న సినీ, టివి స్టార్లు**
**- లక్షల్లో ప్రజలు తరలి వచ్చే అవకాశం**

మచిలీపట్నం, జూన్ 4,నిజం న్యూస్,కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నం మంగినపూడి బీచ్ ఫెస్టివల్ కు రంగం సిద్ధమైంది.ఈ నెల 5 నుండి 8వ తేదీ వరకు బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించనున్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని కూటమి నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.ముఖ్యంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఈ ఫెస్టివల్స్ ను వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.గతంలో నిర్వహించిన ఫెస్టివల్స్ కంటే కూడా ఈ సారి ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలన్న పట్టుదలతో వున్నారు.అందుకే దాదాపు నెల రోజులనుండి మంగినపూడి బీచ్ ఫెస్టివల్స్ కు సంబంధించిన కార్యక్రమాలపై దృష్టి సారించారు.వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు.వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలంటూ దానికి తగ్గ ప్రణాళికలను సిద్ధం చేసారు.జిల్లా లోనే కాకుండా,రాష్ట్రంలోనే ఇటువంటి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించలేదన్న భావన కల్పించేందుకు గట్టిగా కృషిచేస్తున్నారు.కాగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించటానికి ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను దాదాపు సిద్ధం చేసారు.అందులో భాగంగా పేరు పొందిన పలువురు సినీ,టివి కళాకారులను తీసుకు వస్తున్నారు.అన్ని వర్గాల వారిని అలరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా బీచ్ కు వచ్చేవారికోసం తిను బండారాలు దొరికే విధంగా ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు.దాదాపు రెండువందల స్టాల్స్ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.అన్ని రకాలైన ఆహారం దొరికేవిధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు.అదేవిధంగా చిన్నపిల్లలను ఆకర్షించే విధంగా జంతువుల బొమ్మలు ఇప్పటికే బీచ్ లో ఏర్పాటు చేసారు.ముఖద్వారం ఏర్పాట్లు కూడా దాదాపు అయిపోవచ్చింది.ఈ నాలుగు రోజుల పాటు ప్రజలను ఉత్సహ పరిచెవిధంగా క్రీడా పోటీలను నిర్వహించనున్నారు.ఈ బీచ్ ఫెస్టివల్స్ కు జిల్లా నలుమూలల నుండీ కాకుండా,ప్రక్క జిల్లాల నుండికూడా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చే అవకాశం వుంది.దాదాపు పది హేను లక్షల మంది ప్రజలు ఈ పర్యాటక కార్యక్రమాలకు తరలి వస్తారని వక అంచనా.ఇంత స్థాయిలో భారీగా తరలి వచ్చే ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ట్రాఫిక్ సమస్యలు లేకుండా,వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలు కేటాయించారు.అంతే కాకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.ఎటువంటి అసాంఘిక మైన సంఘటనలు జరగకుండా ఉండేవిధంగా పకడ్బందీగా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది.జిల్లా కలెక్టర్ డి.కె .బాలాజీ,జిల్లా ఎస్పీ గంగాధర్ దీనిపై దృష్టి సారించారు.మచిలీపట్నం నుండి మంగినపుడి బీచ్ కు అనుసంధానంగా వుండే రహదారులను పరిశుభ్రంగా తీర్చి దిద్దారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా వుండే విధంగా ఆర్టీసి బస్సులను పెద్దసంఖ్యలో అందుబాటులోకి తెచ్చారు.పైగా రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ బందరు వాసి కావటంతో దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.మరుపురాని విధంగా ,గొప్పగా బీచ్ ఫెస్టివల్స్ ను నిర్వహిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

## సుపరిపాలన మొదలై ఏడాది...

**- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది..**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 4 :- గౌరవ శాసనసభ్యులు..పంతం నానాజీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించిన 72040..

కాకినాడ రూరల్ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములుమన గౌరవ శాసన సభ్యులు పంతం నానాజీ ఇచ్చిన హామీలు.లోకాకినాడ రూరల్ లో సుమారు 300 ..



1..సిసి రోడ్ల నిర్మాణం పూర్తయింది..
2..డ్రైన్ లు
3..త్రాగునీటి సమస్య పరిష్కారం.
4..మంచినీరు పైప్లైన్లు..
5..ప్రతి ఊర్లో వాటర్ ట్యాంకులు
6.. రైతులకు నీటి సమస్య లేకుండా..

ఇంకా తన దగ్గరకు వచ్చిన ప్రజలకు.. సమస్య ఏదైనా సరే.. పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో..
బాధిత కుటుంబాలకు అండగా..
అన్నా అంటే నేనున్నా అంటూ భరోసానిస్తూ ప్రజల మనసు గెలుచుకున్న మహారాజు..

# వైసీపీ అరాచకానికి ముగింపు

**- కూటమి వికాసానికి ముందడుగు**
**- ఏడాది పాలనలో ఆనందంగా ప్రజలు**
**- కూటమి నేతలు వెల్లడి**




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 4: –రాష్ట్రంలో అరాచక వైసీపీ పాలనకు ముగింపుకు ఏడాది పూర్తయిందని అదే రోజు నుంచి కూటమి ప్రభుత్వ పాలన ప్రజల వికాసానికి ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రారంభమైందంటూ కూటమి నేతలు వెల్లడించారు. బుధవారం రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల కూటమి పాలన మొదటి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ కూటమికి చెందిన నాయకులు కాకినాడ ఎడిబి రోడ్డు కొప్పవరంలో ఉన్న రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి ఏడాది పాలనలో ప్రజలకు అందుతున్న పథకాలు, పాలనా తీరును గురించి వివరించారు. ముందుగా కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి చేసిందన్నారు. ఇచ్చిన హామీల్లో సుమారు 70 శాతం వరకు పైగా పూర్తి చేసి ప్రజాపాలనను అందించిందన్నారు. ఏడాది పాలనలో 1200 కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధి చేశామని, మత్స్యకారులకు 20 వేల సాయం, పింఛను మూడు వేల నుంచి 4 వేలకు ఒకేసారి పెంచామన్నారు. అలాగే అరాచక వైసీపీ పాలనలో అప్పటి సీఎం జగన్ పాలనపై అవగాహన లేక 10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని ముంచారన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచినా కూటమి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పాలన సమాంతరంగా అందిస్తోందని నవీన్ చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి అక్రమాలు చేసి వెన్నుపోటు పొడిచిన జగన్ తిరిగి నేడు అదే పేరుతో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం హాస్యాస్పదమన్నారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన జగన్ రాష్ట్రంలో అతనే తొలి వెన్నుపోటుదారుడని, అతని దినంను ఆయనే చేసుకుంటున్నాడని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. జగన్ చేస్తున్న ఈ నిరసన కార్యక్రమాలకు ప్రజల మద్దతు లేదని వర్మ చెప్పారు. బీజేపీ నేతలు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, పైడా భవన ప్రసాద్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నో నిధులను ఇచ్చి సహకరిస్తుందన్నారు. నాటి సీఎం జగన్ హయాంలో అతను ఎప్పుడు ఢిల్లీ వెళ్ళినా రాష్ట్ర అభివృద్ధి గురించి అడగకపోగా అతని కేసుల గురించి మాత్రమే మాట్లాడి వచ్చేవారన్నారు. తిరిగి ఆయన రాష్ట్రానికి వచ్చిన తర్వాత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. కాకినాడ నగరంలో సుమారు 140 రేషన్ దుకాణాలు ఉంటే కేవలం 30 ఎండియు వాహనాలు ఉన్నాయన్నారు. వారు కూడా రేషన్ వాహనాన్ని ఒక సెంటర్లో పెట్టి ఆ వాహనాలలో అందించేవారని కానీ నేడు ప్రజలు రేషన్ వాహనాలను తీసివేయడంతో ప్రజలు దుకాణానికి వెళ్లి సరుకులు తెచ్చుకుని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 65 ఏళు దాటిన వారందరికీ ఇంటికి వెళ్లి రేషన్ ప్రభుత్వం అందిస్తుందని దాన్ని వినియోగించుకోవాలని మాలకొండయ్య, భవన ప్రసాద్లు సూచించారు. ఇంకా ఎంపీ సానా సతీష్ బాబు, పత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, టీడీపీ నేత పిల్లి సత్యనారాయణ మూర్తిలు ప్రసంగిస్తూ రాష్ట్రంలో అరాచక పాలన పోయి సుపరి పాలన వచ్చిందని చెప్పారు. రానున్న కాలంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని వివరించారు. మాజీ సీఎం జగన్ వారి వైకాపాకు ప్రజలు సమాధి కట్టారని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, టీడీపీ నాయకులు తోట నవీన్, వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బోళ్ల కృష్ణమోహన్, వెన్నపు చక్రధర్ రావు, ఎంపీ సానా కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల గురించి గ్రామాల్లో ప్రచారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 04 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి మండలం అంకూర్, బలిజపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. రెవెన్యూ సదస్సులో పెట్టిన భూ రికార్డులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలు ఒక రోజు ముందుగానే పంచార లేదా, గ్రామంలో రెవెన్యు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని టామ్ టామ్ చేశారా అని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సుల పై ప్రజలకు ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అక్కడే పరిష్కరించదగిన వాటిని రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. నోటీస్ ఇవ్వాల్సిన వాటికి వెంటనే నోటీస్ లు జారీ చేసి గడువు లోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు చౌక ధర దుకాణాల్లో రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి జిల్లాలోని అన్ని చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలంలోని అంకూర్, పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీల్లోని చౌక ధర దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చౌక ధర దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చోట జరగకుండా ఆన్లైన్ రికార్డుతో పాటు స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులు తప్పనిసరిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు.బియ్యం ఇచ్చిన రసీదులను లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు.సన్న బియ్యం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సన్న బియ్యం బాగుందా? ఇదే బియ్యం తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. చౌక ధర దుకాణాల్లో ఇస్తున్న సన్న బియ్యం బాగుందని దీనినే తింటున్నామని లబ్ధిదారులు కలెక్టర్ కు వివరించారు.ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పంచాయత్ సెక్రటరీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# 5000 మంది ఉపాధ్యాయులు తో ప్రత్యేక యోగా కార్యక్రమం



కాకినాడ, జూన్ 4 (నిజం ప్రతినిధి): జూన్ 7న కాకినాడ 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు ఒక కిలో మీటర్ టైటాన్ షోరూం వరకు 5 వేల మంది ఉపాధ్యాయు లతో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7 వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారుయోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న 5 వేల మంది ఉపాధ్యాయులతో కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం , ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. జిల్లా ప్రజలకు ఆరోగ్యవంత మైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7, శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమం కాకినాడ మెయిన్ రోడ్డు 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర 5 వేల మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. . అదేవిధంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం ఈనెల 7వ తేదీన సూర్య కళామందిర్ లో 200 మందితో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో 300 మందితో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగా ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తూ ఈరోజు వెన్నుపోటు దినంతో నిలదీద్దాం..



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 4 :- రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గౌ".శ్రీ" వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు లికాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ గౌ" శ్రీ.కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమంలో భాగంగా సర్పవరం జంక్షన్ నుండి ర్యాలీగా వెళ్లి కాకినాడ రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రివర్యులు గౌ. శ్రీ. కురసాల కన్నబాబు , పార్టీ రాష్ట్ర మహిళా విభాగం లివైస్ ప్రెసిడెంట్ శ్రీమతి జమ్మలమడుక నాగమణి ఈ కార్యక్రమంలో నురుకుర్తి రామకృష్ణ , బెజవాడ సత్యనారాయణ ,నెమం చిన్న, బాబ్జి ,పార్టీ మహిళా నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కండిషనల్ అంగన్వాడిలను రెగ్యులర్ చేయాలి...

**- రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి...**
**- హైకోర్టును తప్పుదోవ పట్టించిన అధికారులపై చర్యలకై డిమాండ్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 4:- 2013 ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 229 మంది అంగన్వాడీ లను కండిషనర్ అపాయింట్మెంట్ మీద రిక్రూట్ చేసిన వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ షాన్ మోహన్ కి వినతిపత్రాన్ని అందించగా, ఆయన స్పందిస్తూ ప్రస్తుతం ఎవర్ని తొలగించే ఉద్దేశం లేదని చెప్పారన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ మాట్లాడుతూ,2013 జనవరి నెలలో అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడంలో జిల్లా అధికారులు ప్రదర్శించిన అత్యుత్సాహం వల్ల నేటికీ 229 మంది అంగన్వాడీలు అభద్రతాభావంలో జీవిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగంలోకి తీసుకునే ముందు కండిషనర్ అపాయింట్మెంట్ అని చెప్పకుండా పోస్టులు భర్తీ చేసి, ఇప్పుడు రోస్టర్ క్యాండిట్లు వచ్చారని 13 ఏళ్లుగా పనిచేస్తున్న ఒంటరి మహిళలైన కండిషనల్ అంగన్వాడీలను తొలగించడం అన్యాయమన్నారు. రెగ్యులర్ చేయాలని సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన సందర్భంగా 2020లో అప్పటి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత ఆదేశాల మేరకు కండిషనల్ అపాయింట్మెంట్ వారందరినీ కొనసాగించాలని ఇచ్చిన సర్కులర్ ను కాకినాడ జిల్లా అధికారులు ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర హైకోర్టుకు సబ్మిట్ చేయకుండా కోర్టును సైతం తప్పుదోవ పట్టించారని విమర్శించారు. తక్షణం అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రౌతులపూడి మండలం రామకృష్ణాపురం గ్రామంలో తొలగించిన అంగన్వాడీని తక్షణం దగ్గరలో నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకట రమణ, ఎస్.రాజేశ్వరి, ప్రసన్న, నాగలక్ష్మి, సిహెచ్.రాజేశ్వరి కాకినాడ, అంబెడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లా, ఎ.ఎస్.ఆర్ జిల్లా కండిషనల్ అపాయింట్మెంట్ అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ఆయుధ లైసెన్సులు ప్రమాదకరం



%అస్సాం సరిహద్దు ప్రాంతాల్లో 21 ఏళ్లు నిండిన ప్రజలందరికీ ఆయుధాల లైసెన్సులు మంజూరు చేయాలని అక్కడి బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు నిర్ణయించడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే! సరిహద్దు ఆవలి నుంచి చొరబడి బెదిరింపులకు దిగేవారి నుంచి రక్షణ, వ్యక్తిగత భద్రత కల్పించేందుకు బంగ్లాదేశ్ పొడవునా రెండు జిల్లాల్లోని ఆరు ప్రాంతాల వాసులకు ఆయుధాల లైసెన్సులివ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెబుతున్నారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేయూతనందించాల్సిన కర్తవ్యం ఎన్నికైన ప్రభుత్వాలదే! అందుకు భిన్నంగా మతం, జాతి వైషమ్యాలు రెచ్చగొట్టి%ొ% లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, ఫుడ్ జిహాద్%ొ%తదితర పేర్లతో విభజనను పెంచి లబ్ధి పొందడమే ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడిచే బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ల దుర్మార్గ పాలన. బుల్డోజర్లతో ముస్లింల ఇళ్లను నేలమట్టం చేసి శరణార్థుల్లా మార్చేయడం, వారి జీవనోపాధిని, వ్యాపారాలను దెబ్బతీయడం అస్సాం బిజెపి సర్కారుకు నిత్యకృత్యమే! ఆయుధాలివ్వడానికి ప్రభుత్వం గుర్తించిన ప్రాంతాల్లో ముస్లిం జనాభా అధికంగా ఉండటం ఆందోళనకరం. అక్కడ ముస్లిమేతరులకు ఆయుధాలివ్వడం మత విభజనను తీవ్రతరం చేసి, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడానికి దారితీస్తుంది. సాయుధ ముఠాల పరస్పర దాడులతో ఏళ్ల తరబడి మణిపూర్లో మంటలు రేగడం బిజెపి నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.గత కొన్నేళ్లుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని బిఎస్ఎఫ్, రాష్ట్ర పోలీసులు%ొ% మతం ప్రాతిపదికన అక్రమ వలసదారులను గుర్తిస్తూ, వారిని రాష్ట్ర సరిహద్దులకు తీసుకెళ్లి చట్టవిరుద్ధంగా దేశం నుంచి బయటకు గెంటేస్తున్నారు. జాతి %-% నేల %-% స్థానికతను కాపాడతామని కబుర్లు చెబుతూ%ొ% మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ఎలాంటి ధ్రువీకరణ లేకుండానే బెంగాలీ మాట్లాడే ముస్లింలను తరిమివేసే ప్రక్రియ మరింత తీవ్రమైంది. ఈ చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు పెల్లుబుకడం, గౌహతి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఫిర్యాదులు దాఖలు కావడంతో%ొ% ఇలా నెట్టేసిన 65 మందిని తిరిగి రాష్ట్రంలోకి తీసుకురావాల్సి వచ్చింది. విదేశీయులను వారి దేశాలకు పంపించేయాలని చెబుతూనే, భారత పౌరులా? కాదా? అనే అంశంపై కేసులు పరిష్కారం కాని, ఎలాంటి నిర్ధారణ కాని వారిని దేశం నుంచి పంపివేయలేమని సర్వోన్నత న్యాయస్థానం ఫిబ్రవరిలో తేల్చిచెప్పింది. అక్రమ మార్గాల్లో దేశంలో ప్రవేశించే పేదలు, పత్రాలు లేని, ఎటువంటి నేరచరిత్ర లేని వలసదారులను గౌరవంగా చూడాలి. వారిపట్ల చట్టప్రకారం వ్యవహరించాలి. ట్రంప్ మాదిరిగా అంతర్జాతీయ చట్టాలన్నింటినీ ఉల్లంఘించి, యుద్ధ నేరస్తుల్లా ఘోరంగా అవమానించడమూ సరికాదు. వారిని బూచిగా చూపి స్థానిక ప్రజలకు ఆయుధాలివ్వడం అత్యంత ప్రమాదకరం. ఈ పద్ధతి అనైతికమూ, రాజ్యాంగ విరుద్ధమూ అని భావించడం వల్లే మన దేశంలో ఆయుధ లైసెన్సింగ్ విధానం కఠినంగా ఉంటుంది. 1959 ఆయుధ చట్టం, 2016 ఆయుధ నియమాల ప్రకారం కఠినమైన లైసెన్సింగ్ ప్రక్రియ ద్వారా స్వీయ సంరక్షణకు పరిమిత సంఖ్యలోనే లైసెన్సులు ఇస్తారు. ఇటువంటి కఠిన నియమాలు లేకుండా ఆయుధాలిస్తే అవి చట్టవ్యతిరేక శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదమే ఎక్కువ. వ్యక్తిగత కక్షలు, గ్యాంగ్ల మధ్య హింసకు దారితీయొచ్చు. దీని పర్యవసానాలు అత్యంత తీవ్రంగా ఉంటాయి. అమెరికా తదితర పశ్చిమ దేశాల్లోని గన్ కల్చర్ ఇందుకు సజీవ సాక్ష్యం. అక్కడ సగటున వంద మంది వద్ద 120.5 తుపాకులున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఏటా 30 వేల నుంచి 40 వేల మధ్య తుపాకీ కాల్పుల వల్ల మరణాలు సంభవిస్తున్నాయి. ఎటువంటి కారణం లేకుండానే పౌరులను, చిన్నారులను దారుణంగా పొట్టన పెట్టుకుంటున్న ఉదంతాలెన్నో! అస్సాంలో ఉల్ఫా వంటి ఉగ్రవాద సంస్థల ఆగడాలు గతంలోని భయానక స్థితిని గుర్తు చేసేవే. శాంతి భద్రతలను కాపాడటం, చొరబాట్లను నిరోధించడం, సామరస్యపూర్వక వాతావరణం కల్పించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ఆ కర్తవ్యాలను గాలికొదిలేయడం క్షంతవ్యం కాదు. 'జంగిల్ రాజ్ ఏర్పాటు చేయడానికా ఆయుధాల లైసెన్సులిస్తున్నార'ని ప్రతిపక్షాలు, మేధావులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఇటువంటి ప్రమాదకర నిర్ణయాలను డబుల్ ఇంజన్ సర్కారు వెనక్కి తీసుకోవాలి.

# ఘనంగా సుపరిపాలన వసంత దినోత్సవం....








కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు ) జూన్ 4 :- రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి చేస్తున్న సుపరిపాలనకు ఒక వసంతం పూర్తయిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ సూచనల మేరకు పండుగ వాతావరణంలో రంగ వల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 56% ఓట్లతో 164 సీట్లతో తెలుగుదేశం పార్టీ సారధ్యంలో జనసేన, బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని అన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ. 3 వేలు నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులు పెన్షన్లను రూ. 3 వేలు నుంచి రూ. 6 వేలుకు పెంచడం జరిగిందన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను ఏడాదికి మూడు చొప్పున అందిస్తున్న పథకాన్ని అమలు చేస్తుందన్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో లక్షమంది మహిళలకు కుట్టు శిక్షణలో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఉచితంగా అందివ్వను%శీ%దని అన్నారు. ఈనెల 12న బడికి వెళ్లే ప్రతి విద్యార్థి కి తల్లివందనం కింద రూ. 15 వేలు అందివ్వనుందని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సులలో ఉచితంగా మహిళలు పర్యటించే అవకాశాన్ని కల్పించ ను%శీ%దని అన్నారు. గత ఏడాది ఆగస్టు 23న 13,326 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి రూ. 4వేల 500 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. జల జీవన్ పథకం ద్వారా గ్రామ ప్రజలకు రక్షిత మంచినీరు అందివ్వాలనే సంకల్పంతో ట్యాంకుల నిర్మాణం, పైపులైనులు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 860 కోట్లతో రోడ్లకు మరమ్మతులు పూర్తి చేయడం జరిగిందన్నారు. 26 వేల మినీ గోకులాలు నిర్మించడం జరిగిందన్నారు. రూ. 1000 కోట్లతో గిరిజన గ్రామాలలో రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు .ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు నాలుగు కోట్లను రాష్ట్రంలో 400 పంచాయతీలకు వరద సహాయ పనులకు అందించడం జరిగిందన్నారు. రైతులకు రూ.1674 కోట్లు దాన్యం బకాయిలు కింద విడుదల చేసింది అని అన్నారు. 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ జరుగుతుందన్నారు. రూ. 15 వేల కోట్లతో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు .అదేవిధంగా రూ. 12,500 కోట్లతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు జరుగుతున్నాయని అన్నారు. పేదల గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రక్రియ ఇప్పటికే మొదలైందని అన్నారు . స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ కృషితో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చూరగ0టున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కడుతూ... అభివృద్ధి కంకణంగా... ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ .శ్రీ నగేష్, కొమ్మూరి శ్రీనివాసరావు, అరిగెల వెంకటేశ్వరరావు, ఎం. వరలక్ష్మి, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, బోనం తులసి పెద్ద సంఖ్య లో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# సైకో విమోచన దినోత్సవం అని ప్రజలు బుద్ధి చెబితే,వెన్నుపోటు దినం పేరుతో డ్రామాలా.... పల్లం సరోజిని

బాపట్ల (నిజం చెపుతాం )ప్రజా సమస్యలపై పోరాడాలనుకుంటే దమ్ముగా అసెంబ్లీకి రా జగన్మోహన్ రెడ్డి,ఐదు సంవత్సరాలు అవకాశం ఇస్తే సరైన పాలన చేయకుండా మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని ఎక్కడ నాశనం చేస్తారో అని ప్రజలు ఆలోచించి సైకోని తరిమేయాలనే ఓటు అనే ఆయుధంతో తరిమి,సైకో విమోచన దినోత్సవం జరుపుకుంటున్నారు...వారంలో సిపిఎస్ రద్దు అనిఉద్యోగులను, మెగా డీఎస్సీ,పోలీస్ కానిస్టేబుల్ భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారు, ప్రత్యేక హోదా పేరుతో మీరు చేసిన డ్రామాలు .. మద్యం మీద వేలకోట్ల దోచుకున్న తీరు ప్రతి ఒక్కటే ప్రజలు పరిశీలించారు .... అన్నా క్యాంటీన్లు,ప్రజావేదికను నిర్వీర్యం చేసిన ఘనత తమరుదే జగన్మోహన్ రెడ్డి, కరెంటు చార్జీలు ఏడుసార్లు పెంచిన ఘనత తమ ప్రభుత్వంలో జరిగిన దాన్ని ప్రజలు ఎలా మర్చిపోయారు అనుకున్నారు జగన్మోహన్ రెడ్డి గారు, బూతుల మంత్రులతో గంట అరగంట మంత్రులతో ఆడవాళ్లపై వారి కుటుంబ సభ్యులను అవమానించి అసెంబ్లీలో అవహేళనగా మాట్లాడిన పాలన మీది,నిజంగా నిస్వార్థంగా రాజకీయం చేసే ఉద్దేశం ఉంటే తల్లి,చెల్లెలిపై ఇచ్చిన ఆస్తులపైన మీరు చేస్తున్న రాజకీయం ప్రజల గమనించటం లేదనుకుంటారా, ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి బాబాయి హత్య కేసు ఏమి చేశావు, ఏమి చెయ్యరు ఎందుకంటే చేపించినది, కర్త, కర్మ ఎవరు అనేది రాష్ట్ర ప్రజల మొత్తానికి తెలుసు, శవ రాజకీయాలు చేయడంలో మీకు మీరే సాటి జగన్మోహన్ రెడ్డి గారు, ఐదు సంవత్సరాల కాలంలో నేను ఈ అభివృద్ధి చేశాను ఈ పరిశ్రమలు తెచ్చాను అని చెప్పుకునే స్థితిలో మీరు ఉన్నారా, ఇచ్చిన మాట ప్రకారం మా కూటమి ప్రభుత్వంలో పెన్షన్ల పెంపు, మూడు ఉచిత సిలిండర్లో, మెగా డీఎస్సీ, రహదారుల నిర్మాణం, మినీ గోకుల షెడ్లు,కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, రాజధాని నిర్మాణం, పోలవరం 2027 లో పూర్తి చేయటం కొరకు శరవేగంగా పనులు జరపటం , ప్రముఖ పరిశ్రమలు ఎన్ని వస్తున్నాయి ఇంకా రప్పించడం కోసం చేస్తున్న కృషి అనేది నీ కళ్ళకే కనబడుతున్నాయి, బహుశా నీకు కనబడేమో,ఎందుకంటే ప్రజల సమస్యల కంటే కూడా బెంగుళూరు ప్యాలెస్ లో గడపటం తమరికి ఇష్టం కదా, మా కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని మీకు కూడా అర్థమయ్యే, ఇక్కడ సమస్యలు లేవు అని బెంగళూరులో ఉండటమే మీరు చేస్తున్నారు, త్వరలో తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం తేదీలు కూడా ఖరారు చేయడం జరిగింది . ఇవన్నీ అభివృద్ధి కాదా, ఒక ఎమ్మెల్యేగా మీకు అవకాశం ఇస్తే ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా అసెంబ్లీలో వచ్చి మీ గొంతుకు వినిపించకుండా ఎక్కడ మీ తప్పులను గత పాలనలో అన్ని అడుగుతారని భయపడి అసెంబ్లీకి రాని మీరు,వెన్నుపోటు దినోత్సవం జరుపుతుంటే హాస్యాస్పదంగా ఉంది, తల్లి,చెల్లికి వెన్నుపోటు దినోత్సవం చేయకుండా చేయాలనే ఆ భగవంతున్ని మిమ్మల్ని కోరుకుంటున్నాం... గత తమరపాలనలో మాస్కులు అడిగిన డాక్టర్లను పిచ్చి వాళ్ళని చేసి మానసికంగా చనిపోయే విధంగా చేసిన చరిత్ర, మనిషిని చంపి డోర్ డెలివరీ చేసి న వ్యక్తులను వెంటపెట్టుకున్న చరిత్ర చెప్పుకుంటే చాలా ఉంటాయి ఇలాంటి పాలన మాకు వద్దని ప్రజలు విమోచన దినోత్సవం జరుపుకుంటుంటే,వెన్నుపోటు దినోత్సవం పేరుతో మీరు రాజకీయాలు చేయాలని చూస్తే ఈసారి 11 కాస్త ఒకటి అవుతుందేమో జగన్మోహన్ రెడ్డి గారు.... కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కొనసాగుతాయ ఇచ్చిన ప్రతి ఒక్క మాట తప్పకుండా అమలు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానిమోడీ సహకారంతో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు మీరు చూస్తూ ఉండండి, మీరు చేయలేని అభివృద్ధి, సంక్షేమం మా



పాలనలో తప్పకుండా చేస్తాము ప్రభుత్వ విద్యను నాశనం చేయాలని ఉద్దేశంతో ఐదు సంవత్సరాలు ఒక్క టీచర్ పోస్టు మీరు భర్తీ చేయలేదు. ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నాశనం చేశారు కానీ మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే మంత్రి నారా లోకేష్ గారు మెగా డీఎస్సీ నిర్వహించి విద్య పట్ల తనకున్న శ్రద్ధ, నిరుద్యోగుల పట్ల తనకి ఉన్న ఆలోచన విధానం నీ కంటికి కనబడుతున్నాయా లేదా జగన్మోహన్ రెడ్డి... ఇకనైనా మీ చిల్లర,శవ రాజకీయాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి అని బాపట్ల మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ తెలిపారు